విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

సోమవారం 03 ఫిబ్రవరి 2025 8 పేజీలు

నేడు గుంటూరు నగరపాలక సంస్థ
స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

- ఉదయం 10.30 నుంచి 3 గంటల వరకు పోలింగ్
- మూడంచెల భద్రతతో పోలీస్ బందోబస్తు
- సజావు నిర్వహణపై సమీక్ష
- ఏర్పాట్ల పరిశీలనలో కమిషనర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థలో సోమవారం జరగనున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ఆదివారం కమిషనర్ ఎన్నికల అధికారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచిక బోర్డులు, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కంపార్ట్‌మెంట్, బ్యాలెట్ బాక్స్, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. పోలింగ్ సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3 గంటలకు ముగుస్తుందన్నారు. ఓటు వేయుటకు వచ్చే కార్పొరేటర్లకు మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని, లోపలకు వచ్చు సమయంలో నగరపాలక సంస్థ జారీ చేసిన ఐడెంటీ కార్డులు విధిగా కలిగి ఉండాలన్నారు. ఫోన్లు, ఎలక్ట్రికల్ సంబంధిత వస్తువులు, ఏ ఇతర సామగ్రిని పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడదన్నారు. కార్పొరేటర్ల ఇతర వస్తువులు భద్రపరచుటకు నగరపాలక సంస్థ పార్కింగ్‌లో పౌరసేవా కేంద్రం వద్ద ప్రత్యేకంగా మిగతా 2 లో ...

నందిగామ మున్సిపల్ పీఠం 'టీడీపీ' కైవసం !



విశాలాంధ్ర నందిగామ : మున్సిపల్ పీఠం నేడు తెలుగుదేశం కైవసం చేసుకోనుంది అనేది ప్రత్యేకంగా చెప్పనవసరలేదు. కానీ చైర్మన్ పీఠంపై ఎవరిని కూర్చో బెడతారు అనేది మాత్రం ఆదివారం అర్ధరాత్రి వరకు క్లారిటీ రాలేదు. ఏది ఏమైనప్పటికీ నందిగామ మున్సిపల్ చైర్మన్ పీఠం కూటమి కైవసం చేసుకుంటుంది అనేది మాత్రం చెప్పవచ్చు. నందిగామ మున్సిపాలిటీలో మొత్తం 20 కౌన్సిలర్ స్థానాలు ఉండగా గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో దేశం పార్టీ నుండి 6 మంది కౌన్సిలర్లు ఎన్నిక కాగా 13 మంది కౌన్సిలర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఒక కౌన్సిలర్ జనసేన పార్టీ నుండి గెలుపొందారు. అనంతరం వైసీపీ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో అప్పటి మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ వరలక్ష్మి అనారోగ్య కారణాలతో అకాల మృత్యువాత పడ్డారు. తర్వాత వైస్‌చైర్మన్‌గా ఉన్న ఏడవ వార్డు కౌన్సిలర్ నాగరత్నం చైర్మన్ పీఠాన్ని అవరోధించారు. మరి కొన్నాళ్లకు ఆమె కూడా అకాల మరణం చెందారు. తర్వాత ప్రస్తుత చైర్మన్‌గా ఉన్న అప్పటి రెండవ వైస్‌చైర్మన్‌ను చైర్మన్ కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికల్లో నందిగామతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తదనంతరం నందిగామ మున్సిపాలిటీలో అనేక మార్పులు మిగతా 2 లో ...

బీసీలు పాలించే స్థాయికి ఎదగాలి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రచురించిన క్యాలెండర్, డైరీని మంగళగిరిలోని ఆర్ కన్వెన్షన్ హాలులో ఆదివారం బీసీ సంక్షేమ శాఖ, చేనేత శాఖ మంత్రి ఎస్.సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు అధ్యక్షత వహించి నిర్వహించారు. ఈ సభ ప్రారంభానికి ముందుగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా శాచించే స్థాయి నుంచి పాలించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కుటుంబం తమ పిల్లలను మిగతా 2 లో ...

అర్జీలు ఇద్దాం... తరలిరండి...

నిరుపేదలకు జంగాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సాధించుకునేందుకు అర్హులైన నిరుపేదలు అర్జీలు అందజేసే కార్యక్రమానికి తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో అర్హులైన పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని కోరుతూ సీపీఐ 8వ డివిజన్ ఆధ్వర్యంలో అర్జీలు పూర్తి చేసే కార్యక్రమం స్థానిక పాతగుంటూరు పార్కు సెంటర్‌లో ఆదివారం చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ స్వయంగా పేదల అర్జీలు పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆది నుంచి సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని పోరాడుతుందని గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి మిగతా 2 లో ...

గుంటూరులో కార్డన్ & సెర్చ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అనుమానితులు, రౌడీషీటర్ల కార్యకలపాల కట్టడికి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ(క్రైమ్స్) సుప్రజ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజమున 5 గంటల నుంచి అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శారదాకాలనీ 20వ లైను నుంచి 30వ లైన్ల వరకు మొత్తం 11 లైన్లలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల గృహాల్లో తనిఖీలు మిగతా 2 లో ...

యోగతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టర్ డీకె.బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని, రోజూ మూడు గంటలసేపు 108 సార్లు సూర్య నమస్కారాలు చేస్తే ఆరోగ్యం బాగుంటుందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ కళ్యాణమండపంలో ఆదివారం ఉదయం మూడు గంటల సేపు 108 పర్యాయాలు సూర్య నమస్కాదాలు కార్యక్రమం జరిగింది. ఈ మెగా కార్యక్రమంలో 148 మంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నందిగామ మున్సిపల్ పీఠం 'టీడీపీ' కైవసం !

జరిగాయి. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే కొందరు కౌన్సిలర్లు తిరుగుబాటు చర్యలు చేపట్టారు. దాని పర్యావసానంగా ఎన్నికలకు ముందు కొందరు ఎన్నికలు అయిన అనతి కాలంలోనే మరికొందరు టిడిపి పంచన చేరారు. మొత్తంగా ఇప్పుడు టిడిపి బలం 13కు చేరింది కాగా ఇద్దరు కౌన్సిలర్లు అకాల మరణం చెందారు. ఇప్పటికీ వారి స్థానాల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించలేదు కాబట్టి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. కాగా ఐదు స్థానాల్లో ఉన్న వైసీపీ కాస్త గత శనివారం 19 వార్డు కౌన్సిలర్ మంద మరియమ్మ ఏ పార్టీలోకి చేరకుండానే వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా ఆమె స్వయంగా ప్రకటించుకున్నారు. ఇప్పుడు ప్రస్తుతానికి వైసీపీ బలం 4కు చేరింది. సోమవారం నందిగామ మున్సిపాలిటీలో జరిగే చైర్మన్ ఎన్నికలో కూటమిదే అగ్రస్థానంగా ఉంది కాకపోతే కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నేనంటే నేనంటూ ఎవరికి వారు వారి చాయశక్తులా గత ఆరు నెలల నుండి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇదంతా గమనించిన నందిగామ ఎమ్మెల్యే వారి కార్యాలయం నుండి ఇటీవల ఓ ప్రకటన విడుదల చేశారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో ఫైనల్ ఎమ్మెల్యే కార్యాలయాన్ని అని ఓ ప్రకటన చేశారు. కానీ నేడు జరిగే చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక కు మాత్రం పోటీలో ఉన్నవారు తమ ప్రయత్నాలు మాత్రం మానుకో లేదని చెప్పవచ్చు. కొందరు సైలెంట్‌గా విజయవాడ ఎంపీతోపాటు పలువురు మంత్రులు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలను కలిశారు. మరికొందరు బాహాటంగానే వారి సామాజిక వర్గాన్ని కూడగట్టుకుని మరి చైర్మన్ పదవి తమ సామాజికవర్గానికి ఇవ్వాలని ఎంపీ మరియు ఎమ్మెల్యేలను కోరారు. కాగా నేడు జరిగే చైర్మన్ ఎన్నిక నిర్ణయం మాత్రం ఫైనల్‌గా నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యదే అని మాత్రం నందిగామ ప్రజలు ముక్తకంఠంగా చెప్తున్నారు. ఆమె మనసులో ఎవరున్నారు ఎవరిని ఆమె ప్రపోజ్ చేస్తారు అనేది మాత్రం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక గురించి ఆలోచించే ప్రతి ఒక్కరిలో ఉత్కంఠ నెలకొని ఉంది.

నేడు గుంటూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

ఏర్పాటు చేసిన క్లోక్ రూమ్‌లో భద్రపరచుకోవాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోకి ఇతర వాహనాలు పార్కింగ్ నిషేధించామన్నారు. ఓటింగ్ కోసం కార్యాలయానికి వచ్చే కార్పొరేటర్ల వాహనాలను గాంధి పార్క్ పార్కింగ్‌లో పెట్టాలన్నారు. ఓటు వేయుటకు వచ్చు కార్పొరేటర్లు నగరపాలక సంస్థ ప్రధాన ద్వారం నుంచి ప్రవేశించి పోలీస్ తనిఖీ అనంతరం పోలింగ్ కేంద్రంలో వారి ఓటు వినియోగించుకొని, నగరపాలక సంస్థ పార్కింగ్ ద్వారం నుంచి బయటకు వెళ్ళేలా ఏర్పాట్లు చేశామన్నారు. నగరపాలక సంస్థ ఉద్యోగులు విధిగా నగరపాలక సంస్థ గుర్తింపు కార్డుతో, వారికి కేటాయించిన విభాగాల్లోనే విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారలు సిబ్బంది ఉదయం 8 గంటలకల్లా గుర్తింపు కార్డుతో విధులకు హాజరుకావాలని, ఎన్నికల అధికారి తప్ప ఇతర ఎన్నికల సిబ్బంది ఫోన్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడదన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశ ద్వారానికి, బయటకు వెళ్ళు ద్వారాలకు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మూడంచెల భద్రతతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి, డీసీ-1 డి.శ్రీనివాసరావు, కౌన్సిల్ సెక్రటరీ పి.శ్రీనివాసరావు, ఓటర్ల గుర్తింపు అధికారి, నగరపాలక సంస్థ మేనేజర్ షేక్ బాలాజీ బాషా, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలు పాలించే స్థాయికి ఎదగాలి

ఉన్నత చదువులు చదివించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని మంత్రి కోరారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాలలో బీసీ వర్గాలకు కావలసిన అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించడానికి ఇది వేదిక కాదని మరొకసారి ఈ అంశాలపై చర్చిద్దామని మంత్రి తెలిపారు. బీసీల సంక్షేమం కోసం కేసన శంకర్రావు నిత్యం పనిచేస్తున్నారని మంత్రి సబిత అభినందించారు. తొలుతగా అతిథులను వేదికపైకి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ ఆహ్వానించారు. ఈ సభలో గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్, జిల్లా బీసీ నాయకులు కాగితాల స్వాతి గౌడ్, కన్నా మాస్టర్, రఘుపతి నాగమల్లేశ్వరరావు, రఘుపతి, కొల్లూరు హనుమంతరావు, బ్రహ్మానంద శర్మ, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కోలా అశోక్, మొప్పన వెంకటరావు, కనకారావులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో కార్డన్ & సెర్చ్

నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాల వివరాలు, వ్యక్తుల వివరాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తనిఖీ చేశారు. ఈ ప్రక్రియను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. మొబైల్ స్కానింగ్ పరికరాలు ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను తనిఖీ చేసి వారిపై ఏవైనా కేసులు ఉన్నాయా...?, ఇంతకుముందు ఏఏ నేరాలకు పాల్పడినారు..?, ఏవైనా నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్నారా...?, కోర్టు కేసుల విచారణకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నారా...?, వారి అసలు చిరునామా ఏది...? తదితర కోణాల్లో తనిఖీ చేశారు. ఈ కార్డన్ సెర్చ్ ప్రక్రియలో వీడియోగ్రఫీ, బాడీ వోర్న్ కెమెరాలతో రికార్డు చేస్తూ రౌడీషీటర్ల ఇళ్లను, గంజాయి కేసుల్లో ముద్దాయిల ఇళ్లను తనిఖీ చేసి సుమారు 20 మంది అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలు సేకరించారు. సరైన పత్రాలు, అసలు పత్రాలే లేని 43 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను స్వాధీనం చేసుకొని వాటిని తదుపరి చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు సమర్పిస్తే వాటిని తిరిగి అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ దీక్ష, వెస్ట్ డీఎస్పీ అరవింద్, సౌత్ డీఎస్పీ భానోదయ, సీసీఎస్ డీఎస్పీ శివాజీ రాజు, అరండల్‌పేట సీఐ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు ఇద్దాం... తరలిరండి...

పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర ఇచ్చారని, అది సరిపోదు కాబట్టి తాము అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని, రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. అయితే పెరిగిన ఇటుక, సిమెంట్, ఇనుము ధరల రీత్యా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సీపీఐ కోరుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలను సమీకరించి సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా ఇటీవల జరిగిన క్యాబినెట్‌లో చేసిన ఇంటి స్థలాల తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇళ్ళు లేని నిరుపేదలందరూ ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారందరికీ రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. సీపీఐగా తాము ఆయా డివిజన్‌లలో రాస్తున్న అర్జీ కార్యక్రమంలో అర్హులైన పేద ప్రజలందరూ పాల్గొని అర్జీలు రాయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, నూతలపాటి చిన్న, 8వ డివిజన్ సీపీఐ కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, స్థానిక నాయకులు కాయల రామారావు, నాగరాజు, రాజేష్, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 43 వసంతాలు

-మూసివేత దశ నుంచి ప్రగతిపథం వైపునకు పయనం

-సీపీఐ నాయకుడు తెలనాకుల సత్యనారాయణ కృషి ఫలితం

విశాలాంధ్ర-దాచేపల్లి : పీవీకే, కేపీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 43వ వసంతంలోకి అడుగు పెట్టింది. 1982 ప్రాంతంలో దాచేపల్లిలో ఈ కళాశాలను ఏర్పాటు చేశారు. 1992 వరకు దాదాపు దశాబ్దం పాటు ఉన్నత పాఠశాలలో నడిచింది. ఆ తర్వాత కొత్తగా భవనాలు నిర్మించడంతో అందులో 1996 వరకు సాగింది. అప్పట్లో ఊరికి దూరంగా ఉన్న ఈ కళాశాలకు విద్యార్థులు వెళ్ళకపోవడంతో 1996లోనే పూర్వ గ్రామ పంచాయతీ కార్యాలయానికి మార్చారు. 1997 నుంచి 1998 వరకు ప్రధాన ప్రాథమిక పాఠశాలలో నడిపారు. మళ్ళీ 2001 వరకు నారాయణపురంలోని సీపీఐ కార్యాలయంతో పాటు బ్రహ్మనాయుడు ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్నో బాలారిష్టాలు ఎదుర్కొన్న ఈ కళాశాలలో విద్యార్థులు లేకపోవడంతో మూసివేత దశకు చేరింది. అప్పట్లో దీని బాధ్యత సీపీఐ సీనియర్ నాయకుడు తెలనాకుల సత్యనారాయణ చేతికి వచ్చింది. ఆ తర్వాత ఈ కళాశాల గతి మారింది. దాంతో ఆయన ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి జలవనరుల శాఖకు చెందిన 97 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం నుంచి కళాశాలకు మార్చారు. అందులో జన్మభూమి నిధులతో సొంత భవనాలు నిర్మించారు. 2002 నుంచి అందులోనే తరగతులు నిర్వహిస్తున్నారు. 2003 నుంచి 2006 వరకు కళాశాలలోనే హాస్టల్ పెట్టి మూడు పూటలా భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ఇప్పటి వరకు 21 సంవత్సరాల నుంచి దాతల సహకారంతో ఆయన కళాశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజనం పెడుతున్నారు. అధ్యాపకులు కూడా అక్కడే భోజనం చేస్తారు. కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మహాత్మాగాంధీ మధ్యాహ్న భోజనం నిర్వహణ, విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్‌గా ఉన్న తెలనాకుల సత్యనారాయణ ఆ ట్రస్టు బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగానే అందులో సభ్యత్వానికి రూ.లక్ష చొప్పున తీసుకొని ట్రస్టు పేరుతో డిపాజిట్ చేస్తున్నారు. ఇప్పటికి దాదాపు 25 మంది సభ్యులు చేరారు. వారందరు ఇచ్చిన డబ్బును ట్రస్టు కు జమ చేశారు. మరో ఇద్దరు కూడా ఇటీవల హామీ ఇచ్చారు. 100 మంది సభ్యులను చేర్చే లక్ష్యంతో ఉన్నారు. బ్యాంకులో డిపాజిట్ చేయగా తద్వారా వచ్చే వడ్డీతో కళాశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం నడపాలనే సంకల్పంతో ఆయన ముందుకు నడుస్తున్నారు. కళాశాలలో తాజాగా 178 మంది విద్యార్థులు ఉన్నారు. 12 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. 16 తరగతి గదులు ఉన్నాయి. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు నడుస్తున్నాయి. ఇక్కడ చదువుకున్న ఎంతో మంది విద్యార్థులకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ నుంచి ఉపకార వేతనాలు వచ్చాయి. ఐఐటీ సీట్లు సాధించారు. క్రీడా పోటీల్లో జాతీయ స్థాయి బహుమతులు అందుకున్న విజేతలు ఉన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఏటా మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల కోసం కూడా ఆయన విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసినట్లయితే దాని నిర్వహణ బాధ్యతను కూడా తాను తీసుకుంటానని భరోసా ఇస్తున్నారు. అందులో విద్యార్థులకు కూడా మధ్యాహ్నం పూట ఉచితంగా భోజనం పెడతామని చెబుతున్నారు. తెలనాకుల సత్యనారాయణ చేస్తున్న ఈ మంచి పనికి విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి కూడా ఇటీవల కళాశాలను సందర్శించి అభినందించారు. అయితే గత నెల మొదటి వారం నుంచి జూనియరు కళాశాలల్లో విద్యార్థులకు కూడా ప్రభుత్వమే మధ్యాహ్న భోజనం అమలు చేస్తోంది. కానీ దాని బాధ్యతను ట్రస్టుకు అప్పగించినట్లయితే బీపీటీ బియ్యంతో అన్నం వండించి, అందులో పప్పు, కూర, సాంబారు, మజ్జిగను వడ్డిస్తామని తెలిపారు. ఎటువంటి లాభాపేక్షకు తావు లేకుండా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతం కోసం దాతల సహకారంతో రెండు దశాబ్దాలకు పైబడి ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛందంగాను, సామాజిక స్పృహతోను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదని, ఫీజుల రూపంలో రూ.లక్షలకు, లక్షలు ప్రైవేట్ విద్యా సంస్థలకు ధారపోయకూడదని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను మరింత బలోపేతం చేయాలనే ఒక మంచి ఆశయంతో నిస్వార్థంగా ఆయన పనిచేస్తున్నారు. దాని కోసమే దాతల సహకారంతో ఈ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన పథకాన్ని రెండు దశాబ్దాలకు పైబడి నడుపుతున్నారు. కావున ఈ అవకాశాన్ని కళాశాల ట్రస్టుకు కల్పించాలని కోరుతూ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తితో పాటు సంబంధిత విద్యా శాఖ ఉన్నతాధికారులను కలిసి విన్నవించారు. ఫలితంగా ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందని కమిటీ తరపున ఆయనతో పాటు దాతలు ఆశిస్తున్నారు.

గుండిమెడలో ఘనంగా కొమ్మారెడ్డి కిరణ్ జన్మదినం



విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం గుండిమెడ గ్రామంలో కొమ్మారెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని కొమ్మారెడ్డి కిరణ్ ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు, నాయకులు కేక్ కట్ చేసి కొమ్మారెడ్డి కిరణ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు, సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు,(బుజ్జి), తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, గ్రామ పార్టీ కార్యదర్శి నామతోటి రాంబాబు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ముగిసిన అఖిలభారత సాహిత్య సాంస్కృతిక కళారంగసభలు



విశాలాంధ్ర-గుంటూరు సిటీ : సామ్రాజ్యవాద, ప్రపంచీకరణలకు వ్యతిరేకంగా జాతీయ వాద సాహిత్య, సాంస్కృతిక, కళా ఉద్యమాలను నిర్మిస్తాం. ఏఐపిఎల్‌సిఎఫ్ జాతీయ అధ్యక్షులు గౌతమ్ ముఖర్జీ నగరంలో గత మూడు రోజులుగా అఖిల భారత ప్రజాసాహిత్య సాంస్కృతిక సభలు ఆదివారం స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో విజయవంతంగా ముగిశాయని జాతీయ అధ్యక్షులు గౌతం ముఖర్జీ పేర్కొన్నారు. మూడవరోజు ఈ సందర్భంగా మహిళల మీద దళితుల మీద మైనార్టీల మీద దాడులను ఆపాలని, పాలకవర్గాల గిరిజన వ్యతిరేక చర్యలను ఖండిస్తూ, సామ్రాజ్యవాద దేశాల దేశాలు ప్రోత్సహిస్తున్న యుద్ధాలను ఖండిస్తూ, ప్రజా సంస్కృతి ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ, సాహిత్యం కళలు, సామాజిక, సమానత్వం కోసం సాగే అన్ని ఉద్యమాలకు బాసటగా నిలవాలని, దేశంలోని అన్ని భాషల రక్షణను అభివృద్ధిని డిమాండ్ చేస్తూ సభలు తీర్మానం చేశాయి. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు, ఉపాధ్యక్షులు దివి కుమార్, కోశాధికారి డాక్టర్ భట్టు రమణ ప్రసాద్, జన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి అరుణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. యువకిశోరం భగత్ సింగ్ "రంగ్ దే బసంతి" నాటిక కళాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

గౌడలను కాపాడిన సీఎం : శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: లైసెన్స్ ఫీజులో 50శాతం రాయితీతో కనుమరుగైపోతున్న గౌడ కులాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కాపాడారని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో నెం.13తో కల్లు గీత కులస్తుల అభివృద్ధికి తోడ్పడ్డారని హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా బిసి నాయకులు ఎన్టీఆర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి పూలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కులస్తులకు యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, కూటమి ప్రభుత్వం గీత కులస్తులకు మద్యం దుకాణాల్లో 10 శాతం వాటా కింద 335 మద్యం దుకాణాలను కేటాయించడం హర్షణీయమన్నారు. గీత కులస్తులకు 10 శాతం రిజర్వేషన్‌తో పాటు 335 దుకాణాలకు లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీని అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం "గీసేవానికే చెట్టు" పథకాన్ని తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం "దోచుకునే వారిదే పాలసీ"ని అనుసరించిందని విమర్శించారు. బీసీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్రాజు సాధికార రాష్ట్ర కన్వీనర్ ప్రసన్నంజనేయ రాజు, బీసీ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాసరావు, ఆరాధ్యుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శరణాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : తాడేపల్లి టీడీపీ రూరల్ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెనుమాకకు చెందిన తెలుగు యువత నాయకులు కొల్లి సురేష్ ఆధ్వర్యంలో చినకాకాని పైన్ ఆనంద శరణాలయంలో బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును చిన్నారులు, నాయకులు కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కొమ్మారెడ్డి కిరణ్ తాడేపల్లి మండలంతో పాటు నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురి మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖరరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వేమూరు మైనార్ బాబు, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లిబోయిన శ్రీనివాసరావు, నాయకులు కళ్ళం గోవిందరెడ్డి, తురకా నరేష్, తెలుగు మహిళా నాయకురాలు అనూష, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ : ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 7న హైదరాబాదులో జరగనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెపోగు రాజారావు ఆదివారం కోరారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. లక్ష డప్పులు.... వేల గొంతుకలతో జరగబోయే మహాసభను జయప్రదం చేయాలని నాయకులు కార్యకర్తలను కోరారు.

ఇన్‌ఛార్జ్ వీఆర్వోగా కెపి చారి

విశాలాంధ్ర-యద్దనపూడి : యద్దనపూడి-1 వీఆర్వో సయ్యద్ మహబూబ్ సుభాని పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సస్పెండ్ అయినందున, అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ కింద గ్రామ పరిపాలనా సౌలభ్యం కోసం కారుచోల గ్రామ రెవెన్యూ అధికారి కె.వి.చారిని ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ తహసీల్దార్ జె.విజయశ్రీ ఉత్తర్వులు జారీ చేశారు.

బీసీ కృష్ణ మృతి కళారంగానికి తీరనిలోటు

బైరాపట్నం రామకృష్ణ

విశాలాంధ్ర-అమరావతి : జూనియర్ ఘంటసాల బిరుదాంకితులు, భక్త చింతామణి నాటకంలో బిల్వమంగళుని పాత్రతో ఎన్టీఆర్‌ని తలపిస్తూ అనేక అవార్డులు, సన్మానాలు, సత్కారాలు పొంది మకుటంలేని మేటి నటుడుగా ప్రేక్షక హృదయాలలో స్థిరత్వాన్ని పదిలపరుచుకున్న ప్రముఖ రంగస్థల నటులు బీసీ కృష్ణ మృతి కళారంగానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ ఒక ప్రకటనలో అన్నారు. వారి నటన, భాష, ఆహార్యం పాత్రకే వన్నె తెచ్చిందన్నారు. అలాంటి మహోన్నత నటులు లేకపోవటం నాటక రంగానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ సాంప్రదాయ భాషా ప్రావీణ్యంతో మంచి నటన చాతుర్యంతో ప్రేక్షక లోకాన్ని ఉర్రూతలూగించిన మహోన్నత వ్యక్తి మహానటులు బీసీ కృష్ణ ఇక లేరనే వార్త జీర్ణించుకోలేదన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. అమరావతిలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో పలువురు నాటక రంగ నటులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పి.రామకోటయ్య జాస్తి, సత్యమూర్తి, హార్మోనిస్టు గుంటూరు రాజు, చిక్కాల ఉదయ శేఖర్, నూతలపాటి శ్యాంబాబు, బి.నర్సింహారెడ్డి, మాదాసు పేతురు, ఎం.నాగేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, జి.పానయ్య, బి.రామయ్య, ఎస్కే సత్తార్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులు హృదయ శుద్ధితో జీవించాలి

విశాలాంధ్ర-రెంటచింతల : క్రైస్తవులు హృదయశుద్ధితో జీవించాలని పలువురు బిషప్‌లు ఆకాంక్షించారు. కానుకమాత 175వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కానుకమాత దేవాలయంలో నిర్వహించిన దివ్యబలి పూజా కార్యక్రమాల్లో గుంటూరు మేత్రాసన పీఠాధిపతి చిన్నాబత్తిని భాగ్యయ్య, నల్లగొండ బిషప్ గోవిందు జోజి, విశ్రాంత పీఠాధిపతి గాలిబాలి పాల్గొని ప్రత్యేక ఆరాధనలు చేశారు. భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మరియమాత లోకానికి వెలుగైన క్రీస్తును దేవునికి కానుకగా సమర్పించి పవన్ కానుకమాతగా విరాజిల్లుతోందన్నారు. క్రీస్తు నామంతో జ్ఞానస్నానం పొందిన ప్రతి ఒక్కరూ అదే రీతిలో దేవునికి యోగ్యమైన కానుకగా అంకితం కావాలని ప్రబోధించారు. విశ్వాస దృష్టితోనే దేవుని మహిమను స్తుతించి, దర్శించ కలుగుతామన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో క్రీస్తు స్తుతి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో కన్యా స్త్రీలు, విశ్వాసులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి : పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ ఇల్లు లేని నిరుపేదల నుంచి అర్జీలను పూర్తిచేసే కార్యక్రమాన్ని ఆదివారం మంగళగిరి పట్టణంలోని 17వ వార్డు సీపీఐ శాఖ ఆధ్వర్యంలో మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ 4వ వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ పాల్గొని పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అర్జీలు రాసే కార్యక్రమంలో 17వ వార్డు సీపీఐ శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, రాచకొండ శివ, తాడిబోయిన నరేంద్ర, తాడిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన ఉండాలి

'వర్కుషాపు'లో జీజీఎస్ సెక్రటరీ డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు కొత్తపేటలో ఉన్న శ్వేత ఫీటల్ మెడిసిన్ సెంటర్ నందు డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో 'అల్ట్రాసౌండ్ మాస్టర్ క్లాస్', ఆబ్‌స్టెట్రిక్స్ అల్ట్రాసౌండ్ లైవ్ డెమో వర్కుషాపు గుంటూరు ఆబ్‌స్టెట్రిక్స్ గైనకాలజీ సొసైటీ (జీటీజీఎస్)సహకారంతో ఆదివారం జరిగింది. ఈ వర్కుషాపుకు జీటీజీఎస్ సెక్రెటరీ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించే విధానం గురించి..అలాగే పిండంలోని లోపాలను గుర్తించే విధానాన్ని డాక్టర్ శ్వేత ఈ వర్కుషాపులో వివరించారు. అదేవిధంగా అల్ట్రాసౌండ్ వల్ల వచ్చే లాభాలను..కౌన్సిలింగ్ విధానాన్ని..పరీక్ష చేసే ముందు..తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనంతరం జీటీజీఎస్ సెక్రటరీ డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ ప్రీ-కాన్సెప్షన్ మరియు ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ యాక్ట్-(పీసీపీఎన్‌డీటీ)ను నేడు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా అనుసరించాలని సూచించారు. అసలు లింగ నిర్ధారణ చట్టాన్ని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భారతదేశంలో ఆడభ్రూణ హత్యలను ఆపడానికి..భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని సాధించటానికి భారత పార్లమెంట్ 1994లో ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీవాణి, డాక్టర్ శనక్కాయల రాజకుమారి, డాక్టర్ ఇందిరా, డాక్టర్ షమ సుల్తానా, సీనియర్ గైనకాలజిస్టు, గుంటూరు మెడికల్ కాలేజీ, కాటూరి మెడికల్ కాలేజీ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభితం... కానుకమాత దర్శనం : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతలలోని కానుకమాత దేవాలయం తిరునాళ్ల వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులు, గ్రామస్తులు, విశ్వాసులు తిరునాళ్లలో పాల్గొని దేవాలయంలో ప్రార్థనలు చేశారు. వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కానుకమాత దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విచారణ గురువుల ఆశీర్వాదం అందుకున్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా కానుకమాత తిరనాళ్ల వేడుకలు ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నాయన్నారు. దైవచింతనతో మంచి జీవితాన్ని ప్రతిఒక్కరూ గడపాలన్నారు. కానుకమాతను దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చారు.

కన్నా హైస్కూల్‌లో 'ఆల్‌రౌండ్ ఎగ్జిబిషన్ 2025'

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అగ్రభారత నిర్మాణంలో దేశంలో విద్యార్థులు, యువత 60 శాతం పైగా ఉన్న నేపథ్యంలో భావిశాస్త్రవేత్తలుగా రాణించేందుకు పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పాత గుంటూరు బొడ్డురాయి సెంటర్ కన్నా హైస్కూల్ "ఆల్‌రౌండ్ ఎగ్జిబిషన్ 2025"లో రెండవ రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యారంగంలో దశాబ్దాల అనుభవం ఉన్న డాక్టర్ కన్నా మాస్టర్ వెనుకబడ్డ ప్రాంతమైన పాత గుంటూరులో నాణ్యమైన విద్య బోధన ద్వారా విద్యార్థులను ఆల్‌రౌండ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. విశిష్ట, ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పి పార్వతి, ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి ప్రసాద్ బాబు విద్యార్థులకు బహుమతులు అందించిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను నైపుణ్యాలను, క్రియాశీలతను, స్వంతగా ఆలోచించే నైపుణ్యాలను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయని చెప్పారు. కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తన విద్యార్థుల సమగ్రాభివృద్ధే శ్వాసగా ధ్యాసగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల వైజ్ఞానిక ప్రదర్శనలో 600 పైగా వివిధ అంశాలలో నమూనాలను ఏర్పాటు చేశామని, 20వేల మందికి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సందర్శించారని వివరించారు. కార్యక్రమంలో ప్రధాన సలహాదారు వి రాజేశ్వరి దేవి, ఎకడమిక్ డైరెక్టర్ కె శ్రీదేవి, ఇన్చార్జి ప్రిన్సిపల్ రత్న కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల్లో కిడ్నీ సమస్యలు

- సకాలంలో గుర్తించకుంటే ప్రాణాలకే ముప్పు
- గత పదేళ్లలో పెరిగిన కిడ్నీ బాధితుల సంఖ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వయస్సు మళ్ళిన వారిలో కిడ్నీ జబ్బులు సాధారణమే. కానీ అభం శుభం తెలియని పిల్లల్లో కిడ్నీ జబ్బులు అంటే మనసు చివుక్కు మంటుంది. పెద్దల్లో అంత సాధారణం కాకపోయినా పిల్లల్లో.. కొంతమందిలో కిడ్నీ జబ్బులు కనిపిస్తూ ఉంటాయి. చిన్న పిల్లల్లో కిడ్నీలు ఎందుకు ఫెయిల్ అవుతాయి..దానికి గల కారణాలను కిమ్స్ శిఖర హాస్పిటల్స్ నెఫ్రాలజిస్ట్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ వి.శరత్ చంద్ర మాటల్లో తెలుసుకుందాం..

కారణాలు :

ఐజీఏ నెఫ్రోపతి : ఐజీఏ నెఫ్రోపతి అనేది ఇదొక ఆటో ఇమ్యూన్ డిజార్డర్ (మన ఒంట్లో ఉండే రోగ నిరోధక శక్తి మన అవయవాలపై దాడి చేసే జబ్బు). ఈ వ్యాధి 20 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయసు గల వారిలో వస్తుంది. రక్తపోటు పెరగటం వల్ల తలనొప్పి రావడం, మూత్రం ఎర్రగా రావడం, పాదాలు వాపు రావటం ముఖ్య లక్షణాలు. పని ఒత్తిడి వల్ల వచ్చిన తలనొప్పి అని చాలా సార్లు అశ్రద్ధ చేస్తుంటారు కానీ లక్షణాలు వచ్చేసరికి కిడ్నీలు పాడై డయాలసిస్ చేయాల్సిన దశలో ఆసుపత్రికి వస్తుంటారు.

2. లూపస్ నెఫ్రైటిస్ : ఇది కూడా ఆటో ఇమ్యూన్ సమస్యే. ఇది ముఖ్యంగా 10 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల ఆడ వారిలో వస్తుంటుంది. Systemic Lupus Erythematosus (SLE) అనే జబ్బులో భాగంగా కిడ్నీ పాడవుతుంది. మొహం మీద ఎర్రటి మచ్చలు, మూత్రం ఎర్రగా రావడం, నోట్లో పూయటం, మూత్రం నురగ గా రావడం, చాతి నొప్పి, నెలసర్లు సరిగా రాకపోవడం, కళ్ళ చుట్టూ వాపు, పాదాలు వాపు వంటి కారణాలు తరచూ కనిపిస్తాయి. 3. నొప్పి మాత్రలు విపరీతంగా వాడటం, 4. అతి తక్కువ సమయం లో వ్యాయామం చేయకుండా బరువు తగ్గాలని ఎలాంటి గుర్తింపు లేని మూలికలు పొడులు వాడటం, 5. కొన్ని హెర్బల్ పొడర్లు వాడటం, 6. డయాబెటిస్, 7. ధూమపానం, 8.పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ అంటే ఇది జన్యుపరంగా వచ్చే జబ్బు. కిడ్నీలో, లివర్‌లో నీటి బుడగలు వచ్చి పాడవటం వంటి కారణాల వల్ల చిన్న వయస్సు గల పిల్లల్లో కిడ్నీలు పాడవుతాయి.

ఎటువంటి లక్షణాలు కనిపిస్తాయి : మనుషులలో రెండు కిడ్నీలు ఉండటం వలన కొన్నిసార్లు రెండు కిడ్నీలు 70శాతం పాడైపోయే వరకు ఎలాంటి లక్షణాలు ఉండకపోవచ్చు. ఆకలి వేయకపోవడం.. వాంతి వచ్చేలా ఉండటం.. మూత్రం ఎర్రగా రావటం..నురగగా రావటం, రాత్రి పడుకున్నాక చాలాసార్లు మూత్రానికి వెళ్లాల్సి రావటం, పగలు మూత్రం తక్కువగా రావటం, కళ్ళ చుట్టూ వాపులు (ఉదయం లేవగానే ఎక్కువగా కనిపిస్తాయి). కాళ్లు పాదాలు వాయటం..ఆయాసంగా ఉండటం..నొక్కితే గుంటలు పడటం.. రక్తహీనత.. రక్తపోటు.. కండరాలు నొప్పులు..అతిగా ఎక్కిళ్ళు రావటం.. ఆడవారిలో నెలసరి సరిగా రాకపోవటం.. చర్మం నల్లబడటం/దురద రావటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే కిడ్నీ డాక్టర్‌ను సంప్రదించాలి.

ఎలాంటి పరీక్షలు చేస్తారు : మూత్రం పరీక్ష, మూత్రంలో ప్రోటీన్ పరీక్ష, సెరం క్రియాటిన్, అల్ట్రా సౌండ్ కెయూబీ (కిడ్నీలు ఎలా ఉన్నాయో చార్టింగ్‌లో చూపే పరీక్ష), అలాగే రక్తంలో షుగర్ పరీక్ష, కిడ్నీ బయాప్సీ(కిడ్నీ నుంచి చిన్న ముక్క తీసి సూక్ష్మ పరీక్ష చేయడం) ఇవే కాకుండా అవసరాన్ని బట్టి కొన్ని పరీక్షలు కూడా చేయడం జరుగుతుంది.

మూత్రపిండం పని తీరు మందగిస్తే నయం చేయడం కష్టమే : డాక్టర్ వి.శరత్ చంద్ర

శరీరాలను శుద్ధిగా..ఉంచే సహజ సిద్ధంగా ఉంచే యంత్రాలు మూత్రపిండాలు. కిడ్నీలు నిరంతరాయంగా రక్తంలోని వ్యర్థాలను వడకడుతూ ఒంట్లో ద్రవాల సమతుల్యతను కాపాడుతూ అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి మూత్రపిండాలు. వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఒకసారి మూత్రపిండం పనితీరు మందగించి విఫలమవటం మొదలైతే దానిని పూర్తిగా నయం చేయటం కష్ట సాధ్యమైన పని. కిడ్నీలు పని చేయటం మొరాయిస్తే ఆరోగ్యం అస్తవ్యస్తమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి వంద మందిలో 40 మంది రకరకాల మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రతి 1000 మందిలో ఒకరికి పుట్టుకతోనే ఒక కిడ్నీ ఉండటం.. ఉన్న పని చేయకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు. కిడ్నీ సమస్యలు పుట్టుకతోను.. జన్యుపరంగా వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇన్ఫెక్షన్ తో వచ్చే కిడ్నీ జబ్బులు కూడా అధికంగానే ఉంటాయి. కొన్ని రకాల కిడ్నీ జబ్బులను మందులతో నయం చేసుకోవచ్చు. కిడ్నీ పూర్తిగా పని చేయకపోయినా రెండు సంవత్సరాలు పైబడిన పిల్లలకు కిడ్నీ మార్పిడి చేసే అవకాశాలు ఉన్నాయి.

సీపీఐ సీనియర్ నాయకులు వీరాంజమ్మకు నివాళులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని పాత మంగళగిరి సీపీఐ సీనియర్ నాయకులు కాటాబత్తుల కోటేశ్వరరావు సతీమణి కాటాబత్తుల వీరాంజమ్మ(92) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. ఆమె భౌతికకాయానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నాయకులు దోనేపూడి సూరిబాబు, వల్లూరి వాసు, దోనేపూడి బాబు, బత్తూరి మోహనరావు, పాత మంగళగిరి సీపీఐ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

21న బాబాకు ఉరుసు గంధోత్సవం

విశాలాంధ్ర-దాచేపల్లి : సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు ఎందరో మహానుభావులు ఈ పుణ్యభూమిలో జన్మించారు. కుల మతాలతో సంబంధం లేకుండా మానవుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు, సామరస్యాన్ని నెలకొల్పేందుకు వారంతా ప్రేమతత్వాన్ని చాటారు. దీంతో నేటికీ వారిని దైవ స్వరూపులుగా ప్రజలు కొలుస్తున్నారు. ఇందులో సయ్యద్ సైదావలీ బాబా ఒకరు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి గ్రామీణ మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో ఉన్న ఈ బాబా దర్గాలో ఈ నెల 21న ఉరుసు గంధోత్సవం నిర్వహిస్తారు. వాటి ఏర్పాట్లను దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పర్యవేక్షిస్తున్నారు. హిందూ, ముస్లిం సోదర కుటుంబాల్లో ప్రజలు, మహిళలు వారి వారి నమ్మకాలకు అనుగుణంగా ప్రతి శుక్రవారం ఈ దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఏటా ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో ఈ ఉరుసు గంధోత్సవం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులు, మహిళల కోసం తగిన సౌకర్యాలతో పాటు అన్నదాన వసతిని కల్పించనున్నారు. ప్రజా సహకారంతో గంధోత్సవాన్ని ఘనంగా చేయదానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా ముజావరు షేక్ హుస్సేన్ తెలిపారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత కల్పించిందని, ప్రాజెక్టుల వారీగా నిధులు ఇచ్చిందని ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. పోలవరానికి రూ.5936 కోట్లు ఇవ్వడం రాష్ట్ర జీవనాడి పూర్తిపై ఆశలు, నమ్మకాన్ని కలిగించిందన్నారు. ఎన్డీయే కొత్త ప్రభుత్వంలోనే పోలవరం తాజా డీపీఆర్ ఆమోదించారన్న జీవీ.. తద్వారా రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు వచ్చిన నిధుల్లో ఇవే అత్యధికం అన్న ఆయన ప్యాకేజీలో భాగంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడంతో ఇప్పటికే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పరోక్షంగా అమరావతి, మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వ్యవసాయం, విద్య రంగాల్లో భారీగా నిధుల రాకకు అవకాశం ఉందని... ఆ మార్గాల్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు.

భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా వార్షికోత్సవ ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-మంగళగిరి : దక్షిణ షిరిడీగా పేరుపొందిన పెదవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవ మహోత్సవ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్, గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం ఆదివారం తెలిపారు. భగవాన్ శ్రీ సత్య షిరిడీ సాయిబాబా మందిరంలో 19వ వార్షికోత్సవ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటల నుంచి కాకడహారతితో మొదలై పాలాభిషేకం బాబా వారికి అన్నాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. ఇందులో భాగంగా సినీ సంగీత గాయనీ గాయకులచే సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, మ్యాజిక్ షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి, భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవ మహోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. అలాగే ఉదయం ఎనిమిది గంటల నుంచి అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, 70 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సుమారుగా 90 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోనున్నారని తెలియజేశారు. స్వామి వారి భక్తులు విచ్చేసి బాబా వారి ఆశీర్వచనాలు తీసుకొని, అన్న ప్రసాదాలు స్వీకరించి ఆయన కృపకు పాత్రులు కాగలరని భక్తులకు విజ్ఞప్తిచేశారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ విద్యా సదస్సు

విశాలాంధ్ర-వినుకొండ : నోబుల్ టీచర్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా విద్యా సదస్సు ఆదివారం వినుకొండలోని జాషువా కళా ప్రాంగణంలో నిర్వహించినట్లు ఎన్టిఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా ప్రమాణాల పెంపుదల - ఉపాధ్యాయుల పాత్ర " అను అంశంపై విద్యాసదస్సు నిర్వహించినట్లు ఎన్ టి ఏ జిల్లా అధ్యక్షుడు కోసూరి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాతంగి సాంబశివరావు తెలిపారు. ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ హాజరై మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని నిరంతరం విద్యార్థిగా ఉండే ఉపాధ్యాయునికి సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బోధనా పద్ధతులు సాంకేతికత జోడించి విద్యార్థులకు బోధించాలని అన్నారు. న్యాయవాది రామకోటేశ్వరరావు, ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్‌రావు, సైదారావు, కె. వెంకట్, మాదాల రామకృష్ణ, షేక్ జాన్ బాషా, గజవల్లి నాగపవన్ కుమార్, యడవల్లి శ్రీనివాస శర్మ, ఎన్ సూర్యనారాయణ, జె .శ్రీనివాసరావు, కొడాలి శ్రీకాంత్, ఏ శ్రీనివాసరావు, కొమ్మ శ్రీకాంత్‌రెడ్డి, వైవి నారాయణ, షేక్ మస్తాన్ వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రావుల శివారెడ్డి సతీమణికి చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : అమరజీవి రావుల శివారెడ్డిపై సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య ఆయనపై ఉన్న అభిమానంతో ఒక పాటను రూపొందించి ఆయన జ్ఞాపకార్థం చిత్రపటంగా కట్టించి వారి సతీమణి రావుల బసవ పున్నమ్మకు ఆదివారం సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబుతో కలిసి ఆయన సతీమణి రావుల బసవ పున్నమ్మ, కుటుంబ సభ్యులకు నూతక్కిలోని వారి స్వగృహములో అందజేశారు.

తాడేపల్లిలో ఎస్పీ సతీష్‌కుమార్ పర్యటన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లిలో ఆదివారం గుంటూరు జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ పర్యటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రత దృష్ట్యా రూట్ మ్యాప్ ఏర్పాట్లపై పర్యవేక్షించారు. ఉండవల్లి సీఎం నివాసం నుంచి రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వరకు సెక్యూరిటీ పాయింట్స్ సీసీ కెమెరాలను ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డీఎస్పీ మురళీకృష్ణ, తాడేపల్లి సీఐ కళ్యాణరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి : బాబురావు

విశాలాంధ్ర-మాచర్ల: అర్హులై ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం తోపాటు ప్రభుత్వమే ఇంటి నిర్మించి ఇస్తానన్న కూటమి ప్రభుత్వ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి మిద్దపోగు బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఇళ్ల స్థలాలకై అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబురావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల మంజూరులో ప్రభుత్వం పారదర్శకత వహించాలన్నారు. స్వీకరించిన అర్జీలను ఈ నెల 3వ తేదీన రెవిన్యూ కార్యాలయంలో ఇవ్వటం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా సెక్రెటరీ మారుతి వరప్రసాదరావు, ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి హాజరవుతారన్నారు. కార్యక్రమం విజయవంతానికి కార్మికులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణా జిల్లా లోని కూచిపూడి నుంచి మొవ్వ వరకు ప్రధాన రహదారి ప్రయాణికుల పైన పంటల పైన దుమ్మెత్తి పోస్తూ తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తుంది. సంక్రాంతి లోపు రహదారులకు పూర్తి స్థాయి మరమ్మతులు నిర్వహించాలని లేకపోతే తదుపరి పరిణామాలకు సంబంధిత ఎమ్మెల్యేలు బాధ్యత వహించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే లకు రహదారుల అభివృద్ధిపై ఆదే శాలు జారీ చేసిన సంగతి విదితమే!! అయితే సంక్రాంతి పండుగ వెళ్లి 15 రోజులు పైనే గడుస్తున్నా పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండల పరిధిలోని పలు రహదారులలో ప్రధాన రహదారైన విజయవాడ నుంచి అవనిగడ్డకు వెళ్ళు ఆర్అండ్‌బి రహదారి, మొవ్వ కూచిపూడి గ్రామాల పరిధిలో గోతులు పూడ్చి కంకర దస్ట్ వేశారు. దీనిపై తారు వేయకపోవడం వల్ల నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు వాహనాల రాకపోకలతో తీవ్రమైన దుమ్ము ధూళి పొగ మంచు మాదిరిగా కమ్మేస్తూ ప్రయాణికుల కళ్ళు ఒళ్ళు దుమ్ముతో నిండిపోతున్నాయి. ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఇదే రహదారిపై ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, ఇసుక టిప్పర్ల కారణంగా రహదారిపై ఉన్న దుమ్ము వెనుక వచ్చే ద్విచక్ర వాహనదారులపై పంట పొలాలపై పడటంతో రైతులకు సైతం తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల కారణంగా లేచిన దుమ్ము ధూళి సమీపంలోని పూత దశలో ఉన్న అపరాల మొక్కలపై పడటంతో పూత నిలిచి పోయి తీవ్ర నష్టం వాటిల్లుతోందని, అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యమేనని వారు గగ్గోలు పెడుతున్నారు. ప్రస్తుతం మినుము పైరులో బూడిద తెగులు, పిల్లాడు, లంబాడీ తెగులు పట్టి పీడిస్తుండగా దానికితోడు సిమెంటు దుమ్ము అదనంగా ఇబ్బందుల పాల్జేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మండల కేంద్రమైన మొవ్వ నుండి కొండవరం పెద ముత్తేవి గ్రామాల ఆర్ అండ్ బి రహదారి సైతం నిర్మాణం జరగక దశాబ్ద కాలం గడచింది. అధికారులు, ప్రజాప్రతినిధులు రహదారుల అభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

శ్రవణపేయం నయన మనోహరం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: జె ఎమ్ ఎస్ నాట్య వేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ నెల నెలా నాట్యవేదం పేరిట కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం ఘంటసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై చిన్నారులచే జరిగిన గాత్ర సంగీత, కూచిపూడి నృత్య ప్రదర్శనలు శ్రవణ పేయంగా, నయన మనోహరంగా సాగాయి. జంగం సోదరీమణులుగా నాట్యరంగంలో గుర్తింపు తెచ్చుకుంటున్న మనీషా చక్రవర్తి, శిరీష చక్రవర్తి నృత్య దర్శకత్వంలో దాదాపు 70 మంది చిన్నారులు పూర్వ రంగం, బ్రహ్మాంజలి, బృందావన నిలయే, సువ్వి సువ్వి, అంజనీ సుతుడు, సందె కాడ పుట్టినట్టి, మంగళం అంశాలను చక్కగా నర్తించి ఆహూతుల అభినందనలందుకున్నారు. అదే వేదికపై చలమేలరా నాటకురంజి వర్ణంతో ప్రారంభించి వరుసగా అన్నపూర్ణాదేవి అర్పింతునమ్మా, అభోగిలో ఎవరి బోధన, స్వరజతి, అన్నమయ్య సంకీర్తనలు వేడుకుందామా, సతులాలా చూడరే, ఇదిగో భద్రాద్రి రామదాసు కీర్తన వంటి అంశాలను శృతిలయలను చక్కగా పోషించుకుంటూ హృద్యంగా పాడి వినిపించారు. జంగం శ్రీనివాస చక్రవర్తి నేతృత్వంలో జంగం విజయ్ కుమార్ పర్యవేక్షించారు.

సముద్రంలో మత్స్యకారుడు గల్లంతు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : మండల సముద్రతీర ప్రాంత గ్రామమైన సత్రవపాలెంకు చెందిన మత్స్యకారుడు చింతా ఏడుకొండలు అలియాస్ పెద సుబ్బారావు (61) మచిలీపట్నం తీరంలో చేపల వేటకు వెళ్ళి గల్లంతయ్యాడు. శనివారం సాయంత్రం సత్రవపాలెం గ్రామానికి చెందిన పడవలో తోటి జాలర్ల బృందంతో కలిసి వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చింతా ఏడుకొండలు రాత్రి తమతోనే ఉన్నాడని, ఒకవేళ నిద్రపోతూ అలల వడిదుడుకులకు పడవ నుంచి సముద్రం లోకి జారిపోయి ఉండవచ్చని తోటి మత్స్యకారులు అనుమానిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి తమ బృందంతో చింతా ఏడుకొండలు లేకపోవడాన్ని గమనించిన వారు సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

దుర్గగుడి కొండపై నుంచి దూకి ఆత్మహత్యయత్నం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దుర్గగుడి కొండపై నుంచి దూకి ఆత్మహత్యయత్నం పాల్పడిన వ్యక్తిని సెక్యూరిటీ సిబ్బంది రక్షించారు. ఈఘటన విజయవాడ ఇంద్రకీలాద్రి కొండపై జరిగింది. శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన పొట్నూరి బాలరాజు(32) జీడిపప్పు వ్యాపారం చేస్తుంటాడు. అతనికి ఈనెల 24వతేదీన పెళ్లి జరగాల్సి వుంది. వ్యాపారంలో రూ.3కోట్ల వరకు నష్టం రావడంతో అప్పులపాల య్యాడు. ఈక్రమంలో విజయవాడ దుర్గమ్మను దర్శించుకుని కొండపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నాడు. శివాలయం సమీపంలోని నుంచి కొండపైకి దూకే ప్రయత్నం చేస్తుండగా దుర్గగుడి సెక్యూరిటీ సిబ్బంది స్పందించి వెంటనే అడ్డుకున్నారు. వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అతనిని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు బాలరాజు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పుల బాధతట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నం చేశారు. పోలీసులు అతనికి కౌన్సిలింగ్ చేశారు.

వైభవంగా శాంతి కల్యాణం

విశాలాంధ్ర-అవనిగడ్డ: ఉష పద్మిని సమేత సూర్య నారాయణ స్వామివారి శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులుదీవినరసింహమూర్తి స్వామి వారికి విశేషంగా అలంకరించారు.

రాధా శ్యాంసుందర్ పుష్పాభిషేక మహోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): ప్రజలందరికీ సంరక్షకుడు శ్రీకృష్ణ భగవానుడేనని శ్రీ శ్రీ రాధా శ్యాంసుందర్ మందిర అధ్యక్షులు చక్రధారి దాస్ అన్నారు. ఆదివారం కృష్ణ కరకట్ట వద్ద రాధా శ్యాంసుందర్ మందిరం 23వ వార్షికోత్సవం సందర్భంగా మందిరంలో కొలువై ఉన్న రాధా శ్యాంసుందర్ విగ్రహాలకు 1000 కేజీల సుగంధ పరిమళ భరితమైన రకరకాల పుష్పాలతో మహాపుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ప్రభూజీలు మాట్లాడుతూ ప్రజలను స్టాక్ మార్కెట్ లు కాపాడతాయని, రాజకీయ నాయకులు కాపాడతారని భావించొద్దని భగవంతుడే అందరికీ రక్షకుడని సందేశమిచ్చారు. మందిర నిర్మాణ ప్రారంభంలో ప్రజలందరికీ దూరంగా, ఊరికి చివరగా ఉండేదని, మురళి మోహన్ దాస్, రామ్ మురారి దాస్, ఆత్మారాం దాస్ లు నిర్వహించేవారు అన్నారు. కొద్ది నెలల క్రితం వచ్చిన వరదల ప్రభావం ఆలయం, ఫర్నిచర్ అంతా మునిగిపోవడంతో, మందిరం పుట్టినరోజు సందర్భంగా చక్రధారి దాస్ భక్త బృందం 15 రోజులపాటు చేసిన కృషితో దేదీప్యమానంగా మందిరం వెలుగొందుతుందన్నారు. కాబోయే రోజుల్లో టూరిజం ప్రాంతంగా భక్తులతో పరిడవిల్లుతుందని, అందుకు మనమంతా ప్రేమ పూర్వక సేవతోనే భగవంతుడిని వేడుకోవాలన్నారు. హరే కృష్ణ మహా మంత్ర, భక్తికీర్తనలతో ప్రాంగణమంతా మారుమ్రోగింది. అనంతరం 2000 మంది భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ మహోత్సవంలో మురళి మోహన్ దాస్, ముకుంద మాధవ్ దాస్, ఎమ్మెల్యే కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బలరాం గోవిందా దాస్, బంకీరాయ దాస్, వేణుధారి కృష్ణదాస్, మురారీ దాస్, వ్రజదాందాస్, ఆలయ నిర్వాహకులు, మాతాజీలు ప్రభూజీలు పాల్గొన్నారు. సమస్యలను ముందుగా గుర్తించి సమ ర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని అన్నారు. వైద్య నిపుణులు పాల్గొన్నారు.

అధ్యక్ష పదవిలో మార్పు ఉండదు

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట : మండలపరిషత్తు అధ్యక్ష పదవిలో ఎటువంటి మార్పు ఉండదని ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అన్నారు. మండలాధ్యక్ష పదవిని మార్పు చేయాలని వైసీపీ నాయకత్వంలో జరుగుతున్న చర్చపై శనివారం నాటి 'విశాలాంధ్ర' పత్రికలో వచ్చిన 'మండల వైసీపీలో పరిషత్తు కలకలం' అనే శీర్షికతో వచ్చిన వార్తపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీకి చెందిన కొందరు నాయకులు తనను రాజీనామా చేయాలంటూ ఒత్తిడి తెచ్చిన విషయం వాస్తవమేనన్నారు. శనివారం రాత్రి కూడా కొందరు నాయకులు సమావేశం నిర్వహించినట్లు వివరించారు. తనకు బాధ్యతలు అప్పగించిన నాటి తిరువూరు శాసనసభ్యుడు కొక్కిలిగడ్డ రక్షణనిధి ఎటువంటి గడువు విధించలేదన్నారు. తాజాగా కొందరు అగ్రవర్ణ నాయకులు 'గడువు' అంశాన్ని తెరపైకి తెచ్చి, రాజీనామా చేయాలని పట్టుబడుతున్నట్లు పేర్కొన్నారు. తాను మాత్రం ఎటువంటి పరిస్థితుల్లో పదవికి రాజీనామా చేసే ప్రసక్తి లేదని వివరించారు. వైసీపీ సభ్యులు అవిశ్వాస తీర్మానం దిశగా వెళితే అన్న ప్రశ్నకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రస్తుతం ఇది సాధ్యం కాదన్నారు. ఎస్సీ మహిళగా ఎంపీపీ పదవిలో ఉన్న తాను రాజీనామా చేసి, ఇతర సామాజికవర్గాలకు అవకాశం కల్పించే అవకాశం ఉందన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

సైకిల్ యాత్రికులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సైకిల్‌పై శబరిమలై యాత్రను పూర్తి చేసుకుని వచ్చిన భక్తులను మండలంలోని పలువురు అయ్యప్ప భక్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. విస్సన్నపేటకు చెందిన గున్న శ్రీనివాసరావు, చింతల భార్గవ, మల్లికేశ్వరావు జగదీష్ అను భక్తులు ఈ ఏడాది అయ్యప్ప మాల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా విరుముడి యాత్రను విస్సన్నపేట నుంచి సైకిళ్లపై ప్రారంభించి, శబరిమలై వరకు కొనసాగించి వచ్చారు. వీరిని స్థానిక అయ్యప్ప జ్యోతిపీఠంకు చెందిన అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు.

వెంకటేశ్వరరావుకు నివాళి

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డ 6వ వార్డ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు అవనిగడ్డ వెంకటేశ్వర రావు(మెకానిక్ వెంకటేశ్వరరావు) ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు, విషయం తెలుసుకున్న అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు 6వ వార్డు లో ఇంటి వద్ద వారి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని సూచించారు వెంకటేశ్వరరావు ఇలా హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని, పార్టీ ఒక నిస్వార్థ నాయకుని కోల్పోయిందని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోటార్ సైకిల్ మెకానికులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వెంకటేశ్వరరావుకు ఘన నివాళులు అర్పించారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట కోపా(కాపు అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ ఎయిడ్ ఫర్ పూర్) ఛారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంస్థ డైరెక్టర్లు ఎరుబండి వెంకట కృష్ణారావు, తుంగల నరేంద్రబాబు, డి.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తులసి సంస్థల చైర్మన్ తులసి రామచంద్రప్రభు, డైరెక్టర్ తులసి యోగేష్ చంద్రలు హాజరై ప్రసంగించారు. ప్రతి విద్యార్థి స్వచ్ఛందంగా తమ సంస్థ ఇస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని, విద్యాభివృద్ధి దిశగా పయనించాలని వారు సూచించారు. తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల విద్యార్థులకు వీటిని అందజేశారు. కోపా వ్యవస్థాపక అధ్యక్షుడు డా.బి.గోపాలరావు, మేడి వల్లి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నతాధికారి సుజాతారావు, న్యాయవాది కానాల రామకృష్ణారావు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం :యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్‌పిఏన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. **11201124720 & 11201120265** **1.ఒంటిపులి వెంకటేశ్వరరావు 2. ఒంటిపులి నాగలక్ష్మి**	30 అక్టోబరు-2024	08-అక్టోబరు-2024 నాటికి **రూ.6,78,270.61/- రూ.5,41,625.39/-**	28-జనవరి -2025

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: కృష్ణాజిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ పరిధి, పరిటాల గ్రామ పంచాయతీ, పరిటాల గ్రామం, డి.నం.10-3, ఆర్.ఎస్.నం.637-2ఎ నందు 750 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న పాక్షికంగా పూర్తి అయిన నివాసిత ఆర్‌సిసి భవనంతో 121 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ సిమెంటు రోడ్డు, దక్షిణం: ఒంటిపులి వెంకటేశ్వరరావు ఆస్తి, పడమర: ఒంటిపులి శివశంకర్ యొక్క వాటా కిందకు వచ్చు పార్టీషన్ డీడ్ యొక్క బి షెడ్యూలు ఆస్తి . ఉత్తరం: ఉమ్మడి దారి.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 03 ఫిబ్రవరి, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

పిచ్చికుక్క స్వైర విహారం

విశాలాంధ్ర-వీరులపాడు : మండలంలోని జయంతి గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారంతో 12 మందికి గాయాలతో పాటు ఇదే కుక్క మరో రెండు కుక్కలను కూడా కరవడంతో అవి రెండు చనిపోయిన ఘటన ఆదివారం ఉదయం జయంతి గ్రామంలో చోటు చేసుకుంది. సమాచారం మేరకు ఎక్కడ్నుంచో వచ్చిన ఓ పిచ్చికుక్క గ్రామంలో తిరుగుతూ కనిపించిన వారిని కరవడంతో 12 మంది గాయాల పాయలయ్యారు. పిచ్చి పట్టిన కుక్కను గ్రామస్తులు వెంబడించి చంపినట్లు, గాయాల పాలైన 12 మంది కొంతమంది వీరులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ మరి కొంతమంది నందిగామ ప్రభుత్వాసుపత్రిలోనూ చికిత్స తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వీరంతా ఆరోగ్యంగానే ఉన్నట్లు ఏ విధమైన సమస్య లేదని స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో చికిత్స అనంతరం ఇంటికి వచ్చినట్లు గ్రామ సెక్రెటరీ ఐవి రామారావు తెలిపారు. గ్రామంలోని కుక్కల బెడదను తగ్గించేందుకు సోమవారం తెలంగాణ రాష్ట్రం నుండి కుక్కలను పట్టుకునేందుకు కొంతమందిని రప్పిస్తున్నట్లు వీటిని పట్టుకొని సుదూర ప్రాంతం అడవులలో వదిలి వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు రామారావు తెలిపారు.

వాలీబాల్ పోటీలకు విజయా అకాడమీ విద్యార్థినీలు

విశాలాంధ్ర - చల్లపల్లి: శ్రీ విజయ అకాడమీ విద్యార్థి నీలు వాలీబాల్ జూనియర్స్ విభాగంలో వక్కలగడ్డ జడ్పీహైస్కూల్ టీమ్పై విజయం సాధించి సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. లింగారెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్లో కృష్ణాజిల్లా సెకండరీ స్కూల్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికలకు కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, బాల్బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు జరుగ్గా, విజయా అకాడమీ విద్యార్థినిలు పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్లో లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను, వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీలు టి.అర్జునరావు, ఎం.కోటయ్యలను ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అభినందించారు.

ప్రతిష్ఠామూర్తికి గ్రామోత్సవం

విశాలాంధ్ర - చల్లపల్లి: స్థానిక నారాయణరావు నగర్ కాలనీలో శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవా లయ ప్రతిష్ఠామహో త్సవాలు వైభవంగా జరు గుతున్నాయి. ఆదివారం ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పంచగవ్య ప్రాసన, క్షీరాధివాసము, అధిహోమము, నిత్యాహోమము, అనంతరం ప్రతిష్ఠామూర్తి గ్రామోత్సవం, రాత్రి విష్వక్సేన ప్రార్ధన, నిత్యహోమము, నవగ్రహ ఆరాధన, విశేష మహాశాంతి హోమము, ధాన్యాధివాసము, పుష్పాధివాసము, శయనాధివాసము తదితర పూజాకార్యక్రమాలు నల్లూరు దాశరథి శ్రీనివాస దీక్షితులు బ్రహ్మత్వంలో జరిగాయి. ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం ఉదయం గం.11.45 లకు రేవతీ నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశమందు వరసిద్ధి వినాయక స్వామి ప్రతిష్ఠామహోత్సవం జరుగనుంది.

వినూత్నంగా అను మై బేబీ 3వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): త్వరలో అమ్మలు కాబోతున్న మహిళలు.. ర్యాంప్‌పై తళుక్కుమన్నారు. పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్న స్త్రీమూర్తుల ఆత్మవిశ్వాసం ర్యాంప్ వాక్‌ను మరింత అందంగా మార్చింది. అను మై బేబీ 3వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం వినూత్నంగా నిర్వహించారు. ఎనికేపాడు అను మై బేబీ హాస్పిటల్ నందు జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ తార పూర్ణ.. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ, పాశ్చాత్య వస్త్రధారణతో కాబోయే అమ్మలు ర్యాంప్ వాక్ చేయడం స్ఫూర్తి దాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ.. అను మై బేబీ వార్షికోత్సవ సంబరాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కాబోయే అమ్మల ర్యాంప్ వాక్‌లో భాగస్వామ్యం కావడం తనకు అద్భుతమైన అనుభూతినిచ్చిందని తెలిపారు. శక్తి స్వరూపిణి అయిన దుర్గమ్మ కొలువుదీరిన విజయవాడ నగరంలో నారీ శక్తికి నిజమైన నిదర్శనంగా ఈ కార్యక్రమం నిలిచిపోతుందని ఆమె వ్యాఖ్యానించారు. అనంతరం, అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీదేవి మాట్లాడుతూ.. అను మై బేబీ మూడేళ్ల ప్రస్థానంలో అనేక మైలురాళ్లను అధిగమించిందని అన్నారు. విశిష్టానుభవం కలిగిన వైద్య నిపుణులతో, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అను మై బేబీలో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. అనేక క్లిష్టమైన కేసుల్లో సైతం తమ వైద్యులు అత్యంత నైపుణ్యంతో చికిత్స నందించి చరిత్ర సృష్టించారని తెలియజేశారు. అను మై బేబీలోని ప్రపంచ స్థాయి సదుపాయాల ద్వారా హైరిస్క్ ప్రెగ్నెన్సీ, వాటర్ బర్త్, పెయిన్ లెస్ డెలివరీ సేవలను అందిస్తున్నామని వెల్లడించారు. సేఫ్ హ్యాండ్స్ ప్రోగ్రామ్ ద్వారా 80 కి.మీ. పరిధిలో ఎమర్జెన్సీ నియోనేటల్ చికిత్సలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఒకే ఒక్క ఫోన్ కాల్ ద్వారా నవ జాత శిశువులకు అత్యాధునిక అత్యవ సర చికిత్సలను అందిస్తామని తెలిపా రు. ఇందు కోసం వెంటిలేటర్, తదితర వసతులతో అంబులెన్స్, ప్రత్యేక ఎన్ఐ సీయూ విభాగం ఏర్పాటు చేసినట్లు వివరించారు. అను మై బేబీ వార్షికోత్సవ స్ఫూర్తితో, ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలందించాలనే తమ లక్ష్య సాధనలో పునరంకితమవుతామని డాక్టర్ శ్రీదేవి తెలిపారు. ర్యాంప్ వాక్‌లో పాల్గొన్న గర్భిణీలను హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి.రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అను మై బేబీ వైద్యులు డాక్టర్ కవిత, డాక్టర్ పావని, డాక్టర్ మంజు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విరామం

విశాలాంధ్ర-విజయవాడ: కృష్ణా, గుంటూరు శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి తాత్కాలిక విరామం ప్రకటించడం జరిగిందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు జనవరి 29వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిన తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల మూడవ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ప్రతి సోమవారం కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్లు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తాత్కాలిక విరామం ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. అయితే ప్రజలు తమ అర్జీని మీకోసం ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చని, ఇందు కోసం తమ సమీప గ్రామ లేదా వార్డు సచివాలయాన్ని సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

తెలుగు వారి ఆత్మ శక్తి, ఘన కీర్తి పద్యం

విశాలాంధ్ర-అవనిగడ్డ: తెలుగు వారి ఆత్మ శక్తి, ఘన కీర్తిగా పద్యం నిలుస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం ఒంగోలు ఎన్టీఆర్ కళా క్షేత్రంలో డీవీఎం సత్యనారాయణ రచించిన శ్రీకృష్ణ లీలారించోళ పద్య కావ్యం ఆవిష్కరణ జరిగింది. పద్య కావ్య ఆవిష్కర్తగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సత్యనారాయణ రచనలను ప్రశంసించారు. ఒంగోలు కళా మిత్ర మండలి తెలుగు లోగిలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి పద్య కావ్యం వన్నె తెస్తోందన్నారు. పూర్వం సకల శాస్త్రాలు, విజ్ఞాన విశేషాల బోధన పద్య రూపంలో జరిగేదన్నారు. వెయ్యేళ్ళకు పైగా తెలుగు పద్యం ప్రజల ఆదరణ పొందుతోందన్నారు. డీవీఎం సత్యనారాయణ రచించిన శ్రీకృష్ణ లీలారించోళ పద్య కావ్యం ముద్రణ వర్ణ సహిత చిత్రాలతో అద్భుతంగా ఉందన్నారు.

చిన్న గొల్లపాలెం దీవిలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం

కౌలు రైతుల భూములు ఆక్రమించుకుంటున్నారంటూ గ్రామస్తుల ఆందోళన

భారీగా మోహరించిన పోలీసు బలగాలు

విశాలాంధ్ర - కృత్తివెన్ను: చినగొల్లపాలెం దీవిలో కౌలు రైతులు పెంచుకున్న సరుగు తోటలను కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా నరికి వేయడంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న కౌలు రైతులు తోటలను అక్రమంగా నరికేస్తున్నారంటూ గ్రామస్తులతో కలసి పెద్ద ఎత్తున ఆదివారం ఆందోళన దిగారు. గ్రామంలో ఉద్రిక్తతలు ఏర్పడిన నేపథ్యంలో బందర్ డిఎస్పి చప్పిడి రాజా, ఆర్డీవో కే స్వాతి ఆదివారం ఉదయమే సంఘటన స్థలానికి చేరుకున్నారు. భారీ ఎత్తున పోలీసు బలగాలు ఆదివారం గ్రామంలో మోహరించాయి. దౌర్జన్యంగా నరికివేసిన సర్వే బాదులను లారీలోకి ఎక్కించి తరలించే ప్రయత్నం చేయగా గ్రామస్తులు అడ్డుకున్నారు. బందరు డిఎస్పి, ఆర్డీవోలు కౌలు రైతులతో చర్చలు జరిపి వారికి ఆర్థిక నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. భూ వివాదాన్ని పరిశీలించినట్లయితే బందరుకు చెందిన ఎండూరి రవీంద్ర కుటుంబ సభ్యులకు గ్రామంలో దాదాపు 120 ఎకరాల భూమి ఉంది. ఇందులో 40 ఎకరాలు భూమిలో వివాదం నడుస్తుంది. ఈ వివాదం కోర్టులో ఉన్నట్లు తెలిసింది. ఈ భూమిని సాగు చేస్తున్న కౌలు రైతులు గత పది సంవత్సరాలుగా సర్వే తోటలు అందుబాటులోకి వచ్చిన కొట్టుకునే పరిస్థితి లేక ఆర్థిక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా బందరు ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు భూమి తమదేనంటూ సర్వే తోటను నరికి వేయడంతో వివాదం మొదలైంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వివాదాన్ని సద్దుమనిగించారు.

నేడు శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఐనంపూడిలో పురాతనమైన శ్రీ రుక్మిణీ సత్య భామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం జీర్ణోద్ధరణ చేసి నూతన ఆలయం లో నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.సోమవారం ఉదయం శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి, శ్రీ గోదాదేవి,శ్రీ అభయాంజనేయ స్వామి, ధ్వజస్థంభ శిఖర ప్రతిష్ఠా కార్యక్రమం శ్రీవైఖానసాగమం ప్రకారం ఆచార్య పరాశరం కృష్ణ ప్రసాద్ యాజ్ఞిక పర్యవేక్షణలో ఎక కాలంలో జరుగుతుందని తెలిపారు.

విద్యార్థినిలకు నేత్రపరీక్షలు, హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - చల్లపల్లి: హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో చల్లపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు నేత్ర పరీక్ష శిబిరం, అవగాహన సమావేశం జరిగింది. ఫౌండేషన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు, మోడరన్ ఐ కేర్ నేత్రవైద్యులు డాక్టర్ జి.భానుమూర్తి బాలికలకు నేత్ర పరీక్షలు నిర్వహించి దృష్టిలోపాలు ఉన్నవారిని గుర్తించి కళ్లజోళ్లు అవసరమని సూచించారు. అనంతరం మానవ హక్కులు, బాలల హక్కులు, విద్యాహక్కులు, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలకార్మిక నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.అరుణకుమారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నేత్రవైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పులిగడ్డ జాతీయ రహదారి-216పై ఈ ఘటన జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అవనిగడ్డ రెండవ వార్డ్ కి చెందిన కోసూరు అభిరామ్ (32) తన ద్విచక్ర వాహనంపై మోపిదేవి లోని బ్రాందీ షాపులో వాటా ఉండటంతో మధ్యాహ్నం భోజనం సమయం అవనిగడ్డ తన తనద్విచక్ర వాహనంపై వస్తుండగా పులిగడ్డ సర్కిల్ సమీపానికి ప్రాంతంలో వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురి అయ్యాడు. ఈ సంఘటనలో అభిరామ్ కి తీవ్ర గాయం కావడంతో అక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు పంపించగా అనంతరం అభిరామ్ మృతదేహాన్ని బంధువులకి అప్పగించారు. మృతి చెందిన అభిరామ్ కు భార్య కుమారుడు కుమార్తె కాగా ఇరువురు చిన్న పిల్లలే ఈ సంఘటనతో అవనిగడ్డలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-పమిడిముక్కల: గోపువానిపాలెంలో శ్రీ దాసాంజ నేయస్వామి ఆలయ ప్రతిష్ఠా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం ఆలయం నిర్మించి ఇరవై రెండు సంవత్స రాల పూర్తియైన సందర్భంగా శ్రీ స్వామి వారికి ఉదయం అభిషేకం, తమలపాకులు వడలు అప్పాలతో సహస్రనామార్చన ఆలయ అర్చకులు వేదాంతం రాంబాబు వైభవం గా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాట్లు కమిటీ పరివేక్షించారు.

'బొందిలి'లను ఓబిసీలుగా గుర్తించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రవ్యాప్తంగా 7.5 లక్షల మంది ఉన్నామని తమను ప్రస్తుతం బిసి (బి) కింద పరిగణింపబడుతున్నామని దానిని ఓబిసీలుగా గుర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.లక్ష్మీనారాయణ సింగ్ కోరారు. ఆదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ (బి)కి దాదాపు 24 కోట్లు కేటాయించారన్నారు. మన కులంలో చేతివృత్తులు చేసుకునేవారు లోన్లు కొరకు అప్లై చేసుకోవచ్చని అన్నారు.కేంద్రంలో తమను ఓబిసీగా గుర్తించాలంటే రాష్ట్రం నుండి కేంద్రానికి బిల్లు పంపించాలని అందుకు రానున్న అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు.అలాగే కేంద్రంలో అన్ని పార్టీల ఎంపీలను ఒప్పించి ఓబిసీలుగా మార్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని అందుకు సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు ,ఇతర ఎమ్మెల్యేలు అండగా ఉంటానని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర సెక్రటరీ బొందిలి భవాని భాయ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇచ్చే కార్యక్రమం అవకాశాన్ని కల్పించారన్నారు.ఏ చేతి వృత్తులు చేస్తారో దానికి సంబంధించిన సర్టిఫికెట్లను పెట్టుకుంటే ప్రతి ఒక్కరికి కూడా లోన్స్ఇవ్వటం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు,సలహాదారులు ఉదయ్ సింగ్ గౌతమ్,రాష్ట్ర సెక్రటరీ.బొందిలి భవాని బి.నారాయణ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంచిక చర్ల: ప్రమాద వశాత్తు పొలంలో నీళ్ల కుంటలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కీసర గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. సేక రించిన సమాచారం ప్రకారం కంచికచర్ల మండలం పరిధిలో కీసర గ్రామానికి చెందిన ఆకులు పూర్ణచంద్రరావు గండేపల్లి రోడ్డు నందు గల పొలం నందు టమాట తోటకు నీళ్లు పెట్టే క్రమంలో కుంట వద్ద నీళ్లు తేవడానికి వెళ్లిన పూర్ణచంద్రరావు కాలుజారి నీటి కుంటలో పడటంతో అక్కడే కక్కడే మృతి చెందాడు.స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు.

రమేష్ హాస్పటల్‌లో అధునాతన సిటీ ఎఫ్ఎఫ్ఆర్ టెక్నాలజీ ఆవిష్కరణ

ముందుగా గుండె సమస్యలు గుర్తించి సమర్ధవంతమైన చికిత్స

చీఫ్ కార్డియాలజిస్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్: గుండె సమస్యలను తక్షణమే పరిష్కరిం చేందుకు దేశంలోనే తొలిసారిగా నగరంలోని ఆస్టర్ రమేష్ హాస్పటల్ నందు "ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ సహకారంతో సిటీ ఎఫ్.ఎఫ్. ఆర్ టెక్నాలజీ ఆవిష్కరణ చేసినట్లు రమేష్ హాస్పటల్ చీఫ్ కార్డియాలజిస్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు తెలి పారు. నగరంలోని ఓ హోటల్ నందు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. పాశ్చాత్య దేశాల్లో ప్రివెంటివ్ కార్డియా లజీ విభాగంలో డాక్టర్లు గుండె పోటు ముప్పును ముందుగా గుర్తించేందుకు ఈసిజి, ఎకో, ట్రెడ్మిల్ వంటి సాంప్ర దాయ పరీక్షలపై ఆధారపడకుండా ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం కాల్షియం స్కోర్,సిటీ ఎంజియోగ్రామ్ పరీక్షలను మొదటి ఎంపికగా ఉప యోగిస్తున్నారని అన్నారు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, రికరెంట్, మల్టీ లేయర్, డీప్ న్యూరల్, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్, వంటివి గుండె, మెదడు, క్యాన్సర్ జీనోమ్ సింగిల్ సెల్ అట్లాస్ వంటి అంశాలకు సంబంధించి హై రిజ ల్యూషన్ ఇమేజింగ్ ద్వారా వైద్య రంగంలో మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ చికిత్సలను అందించడంలో సహాయపడతాయన్నారు. గుండె సమ స్యలు ఉన్నవారికి క్యాత్ ల్యాబ్ లోకి వెళ్ళే ముందు పేషెంట్‌కు స్టెంట్ అవ సరమా..? ఎన్ని స్టెంట్స్ అవసరమవు తాయి..? స్టెంట్ సైజ్ ఎంత ఉండాలి ఇవన్నీ సిటీ ఎంజియోగ్రామ్ ఎఫ్. ఎఫ్. ఆర్ (ఫ్రెక్షనల్ ఫ్లో రిజర్వ్), ఫ్లాక్ మార్ఫాలజీ ద్వారా ముందుగానే తెలు సుకోవచ్చని అన్నారు. 2011 లో ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తొలిసారిగా 256 స్లైస్ సిటీ స్కానర్ ఏర్పాటు చేసి సిటీ కాల్షియం స్కోర్, సిటీ ఎంజియో గ్రామ్ పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పరీక్షలు గుండె రక్త నాళాలలో ఏర్పడే పూడికలు ముందుగానే గుర్తించి గుండె పోటు అంచనా వేయడానికి ఉపయోగపడుతున్నాయి అని తెలి పారు. ఇప్పటి వరకు 30 వేలకి పైగా సిటీ ఎంజియోగ్రామ్ పరీక్షలు నిర్వ హించగా వారిలో 2 వేల మందికి పైగా రోగుల్లో తీవ్ర గుండె సమ స్యలను ముందుగా గుర్తించి గోల్డెన్ అవర్‌లో తగిన వైద్యం అందించ డంతో వారి ప్రాణాలను రక్షించినట్లు తెలిపారు. అలాగే 25 వేల మందికిపైగా రోగుల్లో 10 శాతం నుండి 60 శాతం వరకు గుండె రక్త నాళాలలో పూడికలు, కాల్షియం స్కోర్ 1 నుండి 1000 వరకు గుర్తించి వీటిని అదుపులో ఉంచేందుకు మందులు, వ్యాయామం, ఆరోగ్యకర మైన ఆహారపు అలవాట్లు సూచిం చడం ద్వారా గుండె ఆరోగ్యంపై అవగాహన పెంచి సమర్ధవంతమైన ముందస్తు వైద్యం అందించడం జరిగిందన్నారు. అధునాతన సిటీ స్కాన్, ఏ.ఐ.ఆధారిత ప్రివెంటివ్ కార్డి యాలజీ ద్వారా గుండె పోటో..2 కపి 2

ఘనంగా రాధా శ్యాంసుందర్ పుష్పాభిషేక మహోత్సవం

రిజర్వేషన్ల విభజనను కేంద్రం అమలు చేయాలి: కంచె ఐలయ్య

విశాలాంధ్ర-విజయవాడ: రిజర్వేషన్ల విభజనను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తూ రాష్ట్రాలకు ఖచ్చితమైన దిశా నిర్దేశం ఇవ్వాలని ప్రొఫెసర్ కంచె ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడలోని యంబికె భవన్‌లో జరిగిన వర్గీకరణపై రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో విజయ వాడలోని యంబికె భవన్‌లో జరిగిన మేము సైతం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తమకు రిజర్వే షన్లు వద్దని మొత్తం ప్రైవేట్ స్కూల్స్ రద్దు చేసి ప్రభుత్వం స్కూల్లో ఇంగ్లీషు మీడియం పెట్టాలని కోరారు. 35 ఏళ్ల తరువాత ఈ దేశంలో రిజర్వేషన్లు గురించి అడిగేవారు లేరన్నారు. గ్రామాల్లోని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటే పట్టణా ల్లోని పిల్లలకంటే ధీటుగా ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు. గత ప్రభుత్వం విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని, దీంతో వెనుక బాటుకు గురవుతున్న పిల్లలు ఉన్నతికి ఎంతో ఉపయోకరంగా ఉన్నాయ న్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు దేశాన్ని సమూలంగా మార్చేవి అని చెప్పారు. తెలుగు మహాసభల్లో తెలుగును కాపా డాలని కొంతమంది చెబుతున్నారు. వారి పిల్లలను ఏ మీడియంలో చది విస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మా పిల్లలు తెలుగును కాపాడాలి మీ పిల్లలేమో అంబానీ స్కూల్స్‌లో చదవాలా అని ప్రశ్నించారు. చంద్ర బాబు మనవడికి ఇంగ్లీష్ ఎందుకు, ఇంగ్లీష్‌లోనే చెస్ చాంపియన్ సాధిం చే ట్యూటర్లను ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవాలి, పేద పిల్లలు మాత్రమే తెలుగు మీడియంలో చదవి తెలుగును కాపాడాలా అని ప్రశ్నించారు. ఇంగ్లీషు ఏముంది యూట్యూబ్‌లో నేర్చుకోవచ్చని పవన్ కళ్యాణ్ చెబుతున్నారు.ఆయన పిల్లలను యూట్యూబ్ స్కూల్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి పివి సునీల్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక తల్లిగా విరాజిల్లుతున్న మరియమాత

మూడో రోజుకు చేరుకున్న నవదిన ప్రార్ధనలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: దేవుని తల్లి అయిన మరియమాత ఆధ్యాత్మిక తల్లిగా విరాజిల్లుతూ భక్తుల చేత నీరాజనాలు అందుకొంటుందని అవనిగడ్డ విచారణకర్తలు ఫాదర్ గొ్ట్రు సురేష్ మెర్లో అన్నారు. గుణ దల లూర్దుమాత మహోత్సవాల నవ దిన ప్రార్ధనలలో భాగంగా ఆదివారం సాయంత్రం జరిగిన ప్రార్ధనలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశ మిస్తూ భక్తులకు వరాలు ఇచ్చే మాతగా మరియతల్లి ఘనత కెక్కిం దని తెలిపారు. మరియమాత ప్రార్ధన సహాయం ద్వారా ఎన్నో అద్భుతాలు జరిగాయని భక్తులకు వివరించారు. 3వ రోజు నవదిన ప్రార్ధన ఆదివారం కావటంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పుణ్యక్షేత్ర ప్రాంగణం, గుణదలకొండ భక్తులతో సందడి సందడిగా మారింది. అంతకుముందు ఫాదర్ గొ్ట్రు సురేష్ మెర్లో, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు స్వామి, డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్ఎస్ సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్కుమార్ తదితర గురువులు "పవిత్ర దివ్యసత్రసాద మందనంతో" ప్రధాన దేవాలయం నుండి కొండపై లూర్ధుమాత గుహ వద్దకు చేరుకున్నారు. అనంతరం గురువులు "సమిష్టి దివ్యపూజాబలి" సమర్పించారు. సెయింట్ పీటర్స్ కథెడ్రల్, గొల్లపూడి, రాణిగారి తోట, తదితర విచారణల నుండి హాజరైన భక్తులు ఉత్తరించు స్థలంలో వున్న ఆత్మల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఫాదర్ జే జాన్ రాజు, ఫాదర్ జాన్ పీటర్, ఫాదర్ తోట సునీల్ రాజు, ఫాదర్ ఎం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రమణ సేవలు అభినందనీయం: మండలి

విశాలాంధ్ర-విజయవాడ: వైద్య వృత్తితో పాటు పలు రంగాల్లో సేవలందిం చిన డాక్టర్ ఎవి రమణను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ అవార్డులు వేడుకలు నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ వేడు కలకు ముఖ్యఅతిథిగా హాజరైన మండలి బుద్ధప్రసాద్ చేతులు మీదుగా డాక్టర్ ఎవి రమణ నంది అవార్డు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు గత 2 దశాబ్దా లుగా వివిధ సేవలు అందిస్తూ, వైద్య వృత్తిలో కూడా తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. రమణ సేవలు గుర్తించి నంది అవార్డు లభించడం గర్వకారణ మని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, తేజస్వి, కళ్యాణ్ తదితరులతో పాటు వేదిక సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుని దుర్మరణం

విశాలాంధ్ర - చల్లపల్లి: రోడ్డు ప్రమా దంలో వృద్ధుడు దుర్మర ణం పాలైన విషాదకర సంఘటన చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మీపురం పలుగులగండి వద్ద జాతీయరహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగింది. వివరాల ప్రకారం, రామానగరం గ్రామానికి చెందిన వేములపల్లి వెంకట పూర్ణచంద్రరావు(85) దాలిపర్రులోని బంధువుల ఇంట పెదకర్మ కార్యక్రమానికి వెళ్లివస్తున్నారు. టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై తిరిగివస్తున్న ఆయన దాలిపర్రు రోడ్డులోనుంచీ జాతీయరహదారిపైకి మలుపు తిరుగుతున్న సమయంలో బందరువైపు నుంచీ వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో వృద్ధుని తలమీదుగా లారీ టైరు వెళ్లటంతో తల ఛిద్రమైంది. సమాచారం అందుకున్న చల్లపల్లి ఎస్ఐ పివిస్. సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి సంఘటనా ప్రదేశానికి వెళ్లి ప్రమాద కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్షకు అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుని మేనల్లుడు బి.సాయివరప్రసాద్ ఫిర్యాదుమేరకు చల్లపల్లి ఎస్ఐఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవిజి 8 డంపింగ్ యార్డ్ ను పరిశీలిస్తున్న గౌతం

డంపింగ్ ప్రదేశాన్ని మార్చాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: అవనిగడ్డ - నాగాయలంక రోడ్డులో ఉన్న డంపింగ్ ప్రదేశాన్ని తక్షణమే మార్చాలని వైసిపి అభిమాని, యువ నేత బడే గౌతమ్ అన్నారు ఆయన ఆదివారం డంపింగ్ యార్డ్‌ని పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ పంచాయతీలో 25000 జనాభా పైబడి ఉన్న నగర పంచాయతీకి కావలిసిన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఏ కారణాల చేతనో మేజర్ పంచాయతీలలో ఒకటిగా కొనసాగు తుంది. ఇంతటి జనాభా కలిగిన అవనిగడ్డ పంచాయ తీలోని చెత్తను అంతా పంచాయతీ వారు అవనిగడ్డ - నాగాయలంక రోడ్డులో ఈస్ట్ కోస్ట్ సమీపాన రోడ్డు పక్క మార్జిన్లో డంప్ చేస్తున్నారు.,విపరీతంగా పేరుకుపోయిన చెత్తను ప్రతి రోజూ కుక్కలు, పందులు లాగడంతో అందులోని వ్యర్థాలు, జంతు కళేభరాలు రోడ్డు పైకి వచ్చి విపరీతమైన దుర్వాసన వచ్చి నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డుపై ప్రయాణించే వారికి తీవ్ర ఇబ్బందిగా ఆ ప్రదేశం మారింది. ఆ డంపింగ్ ప్రదేశానికి దగ్గరలోని ఉన్న కాలనీ వాసులకు కూడా అందులోన ఎండి వచ్చే కాలుష్యం వలన తరచు అనారోగ్యానికి పాలవుతున్నారు. ఆచెత్తనుతగలుపెట్టినప్పుడు వచ్చే పొగ మరియు మంట వలన ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.

గ్రీగ్ పోటీలకు కాజ విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం కాజ శ్రీ పేకేటి నరసారెడ్డిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు త్వరలో నిర్వహించే కృష్ణా జిల్లా గ్రిగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు టి.వెంకట రమణి ఆదివారం ప్రకటించారు. పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కల జిల్లా పరిషత్ హైస్కూలులో శనివారం జరిగిన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో పాల్గొన్న సీనియర్ బాలుర సాఫ్ట్ బాల్, జూనియర్ బాలుర బ్యాడ్మింటన్, షటిల్, జూనియర్ బాలికల బాల్ బ్యాడ్మింటన్, షటిల్ పోటీలలో మొదటి స్థానంలో విజయాన్ని సాధించి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. అలాగే జూనియర్ బాలికల ఖోఖో విభాగంలో రన్నర్స్‌గా నిలిచారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వారికి శిక్షణను ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పి.ఎన్.బసవయ్యను, విజేతలైన విద్యార్థులను అభినందించారు.

ఎమ్మార్పీఎస్ సభ విజయవంతం చేయండి: రావెళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలు పైబడి చేస్తున్న పోరాటా నికి నాంది పలికే నిమిత్తం ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లో జరుప తలపెట్టిన లక్షల డప్పులు, వేల గొంతులతో సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు కృష్ణా జిల్లాలో గత వారం రోజులుగా మండలాలు, గ్రామాలలో పర్యటిస్తూ ముందుకు సాగుతున్న ఎంఈఎఫ్ జిల్లా నాయకులు రావెళ్ల వరుణ కుమార్ పెదపారుపూడి సెంటర్లో ఆదివారం పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ కుటుంబాలలో కనీసం ఇంటికి ఒకరైన వెసులుబాటును బట్టి హైదరాబాద్ సభకు విచ్చేసి జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంపలగూడెం: జిల్లాలోని గంపలగూడెం మండలం పెనుగొలను లో ఆదివారం జిల్లా సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు డెంటల్ ,షుగర్ ,బీపీ, జనరల్ మొదలైన 220 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తిరువూరు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ దామెర ప్రభాకర్ రావు, కమిటీసభ్యులు జి. నరసింహారావు,వి వెంకటరెడ్డి,యస్. హనుమంతరావు, పి.కృష్ణారావు ఏర్పాటును పర్యవేక్షించారు. ఈనెల 9న ఆదివారం పెనుగొలనులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

అక్రమ తవ్వకాలతో ప్రమాదాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: చెరువుల తవ్వకాల విషయంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో, వారి కారణంగా జరిగే ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. గతంలో చంద్రుపట్ల గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఒక యువకుడు మృతి చెందారు. ఇదే రీతిలో మండలంలోని పలు గ్రామాల్లో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల కారణంగా ప్రమాదాలు జరిగాయి. తాజాగా మారేమండకు చెందిన అధికారపార్టీ నాయకుల కనుసన్నల్లో జరిగే మట్టి తవ్వకాలు ఒక యువకుడి ప్రాణాలకు ముప్పుగా మారాయి.

రైతుల పక్షపాతిగా ఎన్డీఏ సర్కార్: ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ : సాధారణ ప్రజలకు సైతం కొనుగోలు శక్తిని పెంచేలా యువతి యువకులకు ఉపాధి అవకాశాలు పెంచేలా రైతులకు లాభసాటిగా వ్యవసాయాన్ని మార్చే దిశగా కేంద్రం విడుదల చేసిన బడ్జెట్ ఉందని ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య అన్నారు. ఆదివారం ఓ ప్రకటన ద్వారా ఆమె మాట్లాడుతూ సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఈ బడ్జెట్ ఉందని ఎన్డీఏ సర్కార్ రైతు పక్షపాతి అని మరోసారి రుజువైందని అన్నారు. పూర్తిగా ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడే విధంగా బడ్జెట్ అన్ని రంగాలకు ప్రాధాన్యత అందించారని ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన మహిళలకు టర్మ్ లోన్స్ పథకం ద్వారా రుణాలు,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం మహిళల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. రూ.50,65,345 కోట్ల బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ.1,71,437 కేటాయించి వ్యవసాయ రంగ కేంద్రీకృత బడ్జెట్గా నిలిచి రైతుల మన్ననలు పొందిందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణ పరిమితిని రూ.3 నుండి 5 లక్షలకు పెంచడం, కాటన్ మిషన్ ఏర్పాటు, జాతీయ విత్తన మిషన్ ఏర్పాటు, మత్స్య సంపద వృద్ధికి, ఆక్వా రైతులకు తోడ్పాటు కల్పించే చర్యలు, కొత్తగా అస్సాంలో యూరియా ప్లాంట్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం ద్వారా రైతాంగానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఆమెపేర్కొన్నారు.

కమిలి సభలకు తరలి రావాలి..

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : మానవుల సమైక్యతతో, సద్గుణ సంపన్నులు కావడం ద్వారా ఏకాత్మ సంపూర్ణ పవిత్రప్రాప్తిని పొందవచ్చని ఏకాత్మ విజ్ఞాన సమితి అధ్యక్షుడు చిట్టూరి వెంకటేశ్వరరావు అన్నారు. అందరికీ దేవుడు ఒక్కడేనన్న నినాదంతో సర్వమానవులను ఏకం చేస్తూ, వారికి జ్ఞాన బోధ కలిగించాలనే లక్ష్యంతో ఏకాత్మ సిద్ధాంత స్థాపకులు కమిలి బాబా బోధనలు చేశారని తెలిపారు. విజయవాడ మొగల్రాజపురంలో ఉన్న ఏకాత్మ విజ్ఞాన సమితి శ్రీశ్రీశ్రీ కమిలి బాబా ఆశ్రమంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 764వ ఏకాత్మ తత్వ జ్ఞాన సర్వ మానవ సమ్మేళన మహా యజ్ఞ సభలకు కులమతాలకతీతంగా తరలి రావాలని చిట్టూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 10, 11, 12వ తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా తిరువూరు సమీపంలోని గోపాలపురంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కమిలి బాబాజీ ఆశ్రమంలో వేలాది మంది భక్తుల మధ్య సభలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో యజ్ఞధరులుగా మన్నె సత్యనారాయణ, మన్నె ఇందిరా కుమారి, సింగమనేని విశ్వజిత్, సింగమనేని రమ్య వ్యవహరిస్తారన్నారు. 1949 నుంచి కమిలీ షా మహాత్ములు ఏకత్వ సిద్ధాంతాలు బోధించడం ప్రారంభించారన్నారు. సర్వ మానవులకు ఆశ్రయం స్వప్రకాశ ఏకాత్మ యేనని దేవుని ఏకత్వం నిరూపించడం, సమైక్యతను ప్రోత్సహించడం, ఏకాత్మ ప్రబోధంతో సర్వ మానవ సమిష్టితత్వాన్ని ప్రేరేపించడం ఈ మహా సభల ముఖ్యోద్దేశమని వివరించారు. జగద్గురు కమ్లీషా ముఖ్యోద్దేశం కూడా కుల, మత, వర్గ విభేదాలు లేకుండా షట్ తత్వ సాధనతో దేహంలోని దేవుడిని గుర్తించాలనడమని అందుకోసం వివిధ ప్రక్రియలను మహాసభల్లో బోధించడం జరుగుతుందని తెలిపారు. పవిత్ర భావంతో జీవన్ముక్తిని అలవరిచేలా ప్రాణాయామం, ప్రణవ ధారణ, వ్యాయామ క్రమ ప్రార్థన, మనోమస్తిష్క వ్యాయామం, ఉపవాసం, మౌనమనే ఆరు సూత్రాలతో సంస్కరించుకునే కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మహాసభల్లో ప్రతి రోజు ఉదయం 5 నుంచి 6 గంటలు, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ప్రార్థన, ఉదయం 8 నుంచి 12, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ప్రబోధం, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3, రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు సంకీర్తనలు ఉంటాయని వివరించారు. సభాధ్యక్షుడిగా ఏకాత్మ సిద్ధాంత ద్వితీయ అధ్యక్షుడుగా తాను ఏకాత్మ పతాకావిష్కరణ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే ఏకాత్మకతత్వం, పవిత్రాశక్తి విశిష్టత, మస్తిష్కోపాసన, మానవ సమానత్వం అనే అంశాలపై ఉత్తమ ప్రవచకుల ఉపన్యాసాలు ఉంటాయని, సంకీర్తనలో భగవద్గీత, ఖురాన్, బైబిల్, దైవ ప్రసాదిక సద్గంథాల పఠం, సాంస్కృతిక జాగరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చిట్టూరి వెంకటేశ్వరరావు తెలిపారు.. మూడోరోజు పూర్ణాహుతి, ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాల స్వీకరణ ఉంటాయని, భక్తి మార్గంలో కులమతాలకతీతంగా అందరినీ ఆహ్వానిస్తున్నామని వివరించారు.

ఐక్యతే విజయ సూత్రం

దిగ్గజ క్రికెటర్, మోటివేషనల్ స్పీకర్ జాంటీ రోడ్స్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఐక్యతే విజయానికి మూలసూత్రమని, బృంద స్ఫూర్తితో కృషి చేయడం ద్వారా అద్భుత విజయాలను సాధించవచ్చని దిగ్గజ క్రికెటర్, ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ జాంటీ రోడ్స్ పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు ఆదివారం జరిగిన బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0లో ఆయన కీనోట్ ప్రసంగం చేశారు. క్రికెట్ ఆటలో అసాధారణ ఫీల్డింగ్ నైపుణ్యానికి చిరునామాగా ఖ్యాతి గడించిన జాంటీ రోడ్స్ ప్రసంగం.. బీఎన్ఐ సదస్సుకు హాజరైన వాణిజ్యవేత్తల్లో స్ఫూర్తి నింపింది. బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0లో జాంటీ రోడ్స్ మాట్లాడుతూ.. క్రికెట్ మైదానంలో జట్టు సభ్యులందరూ సమన్వయంతో ఆడితే విజయం సాధించినట్లుగానే, వ్యాపార రంగంలోనూ పరస్పర సహకారంతో విజయ పథంలో దూసుకెళ్లవచ్చని అన్నారు. సమయానుకూల నిర్ణయాలు, సత్వర కార్యాచరణతో అద్భుత విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. మార్కెట్ సరళిని ఎప్పటికప్పుడు విశ్లేషించుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. వాణిజ్యవేత్తల నడుమ అనుబంధాన్ని పెంపొందించి, సభ్యులందరి వ్యాపార వృద్ధికి మహత్తర వేదికగా బీఎన్ఐ నిలుస్తుందని అన్నారు. బీఎన్ఐ కాంక్లేవ్ ద్వారా ఏర్పరుచుకున్న అనుబంధాలను కొనసాగిస్తూ వ్యాపార రంగంలో పురోగమిస్తూ, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని జాంటీ రోడ్స్ పిలునిచ్చారు. బీఎన్ఐ విజయవాడ చాప్టర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0లో 1500 మందికి పైగా ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. వేర్వేరు అంశాలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో నూతన వ్యాపార అవకాశాలు, వాణిజ్య వ్యూహాలపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి. వ్యాపారవేత్తల నడుమ అనుబంధం కొనసాగేలా అధునాతన సాంకేతిక వ్యవస్థను బీఎన్ఐ తీర్చిదిద్దిందని బీఎన్ఐ విజయవాడ చాప్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. బీఎన్ఐ నెట్వర్కింగ్ కాంక్లేవ్ 3.0 విజయవంతంగా నిర్వహించడం ద్వారా బీఎన్ఐ విజయవాడ చాప్టర్ ప్రతిష్ఠ మరింత ఇనుమడించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ 3.0 చైర్మన్ మేఘన అచంట, మెంటార్ నందూరి త్రినాథ్, కన్వీనర్ పి. యువ కిషోర్, ట్రెజరర్ మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం'కు తాత్కాలిక విరామం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీ =పట్నం : శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్ విడుదలతో కృష్ణాజిల్లాలో కోడ్ అమలులో ఉన్నందున సోమ వారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారని కలెక్టర్ డీకే. బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికకు జనవరి 29వ తేదీన షెడ్యూల్ విడుదల చేసి తక్షణమే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 3వ తేదీ నుండి మార్చి 8వ తీదీ వరకు కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్లు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం మీకోసం కార్యక్రమానికి విరామం ప్రకటించారని, అయితే పిజిఆర్ఎస్ ఆన్లైన్ పోర్టల్‌లో తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

కాలువలో వ్యర్థాలు తొలగించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): గాంధీనగర్ ఏలూరు కాలువలో వ్యర్థాలు తొలగించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్ కార్పొరేషన్ అధికారులను కోరారు. కాల్వలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని పేర్కొన్నారు. దీంతో పాదచారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కార్పొరేషన్ అధికారులు వ్యర్థాలు తొలగించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి స్వచ్ఛ భారత్ పేరును నిలబెట్టాలని కోరారు.

మామిడి తోటలలో రైతు సంఘం నాయకుల పరిశీలన

విశాలాంధ్ర-గంపలగూడెం : ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం గంపలగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడునల్లనల్లివల్ల నష్టపోయిన మామిడి మరియు మిరప తోటలను మండలం లోని అనుముల్లంక, కనుమూరు గ్రామాల్లో పరిశీలించటంజరిగినది. ఈ సందర్భంగా సాగుచేసిన రైతులు మాట్లాడుతు గత5 సం లుగానల్లనల్లివల్ల పూర్తిగానష్టపోతున్నమని కావున నష్టపరిహారం మరియు పంటల భీమా వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి. వెంకటరెడ్డి ,పండ్ల తోటల కమిటీ ఆధ్యక్షులు చెరుకు. వీరారెడ్డి, జి. వీరభద్రం, డి. బాస్కరరెడ్డి, పి. రాజగోపాల్ రెడ్డి , జి. నరశిహరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణీకుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పించటంలో ఎటువంటి అశ్రద్ధ నిర్లక్ష్యంగా ఉండరాదని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం)నరేంద్ర ఎ పాటిల్ అధికారులకు,సిబ్బందికి సూచించారు. ఆదివారం కాకినాడ-విజయవాడ సెక్ష న్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా కాకి నాడ పోర్టు స్టేషన్‌లో తనిఖీని చేపట్టారు.ప్రయాణీకులకు సజావుగా కార్యకలాపాలు కల్పించి నాణ్యమైన సేవలను అందించడంలో రైల్వే సిబ్బంది పాత్రను ఎనలేనిదని వారి అవిశ్రాంత ప్రయత్నాలే ప్రధాన కారణమని కొనియాడారు.

ముప్పాళ్లకు, సుభాష్ చంద్రబోస్‌కు సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ : శ్రీ వాసవి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపి)గా నియమితులైన ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావుని, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందు కున్న మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కి కూడా కలిసి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ కోట బాలకృష్ణ రావు మాట్లాడుతూ. వినుకొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న కమీషనర్ సుభాష్ చంద్రబోస్ ప్రశంసాపత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా వినుకొండ నియోజకవర్గంలోని అంద రికీ అందుబాటులో ఉంటూ న్యాయ సేవలు అందిస్తూ బార్ అసోసియేషన్ అధ్య క్షుడిగా ఉన్నత పదవులను చేపట్టి నేడు ఏజీపీగా నియమితులైన సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట బాలకృష్ణ రావు, ట్రెజరర్ కోట వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మండవ వెంకట కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు అన్నా సుబ్బారావు, గుడిపాటి నాగ శ్రీనివాసరావు, కాకుమాను అనిల్, గాజుల మస్తాన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత ఎల్ఈడీ టీవీ శిబిరం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గంలో టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ సెక్రటరీ చిన్న కార్య వర్గం ఆధ్వర్యంలో ఉచిత ఎల్ఈడి టీవీ ట్రైనింగ్ స్థానిక సీపీఐ ఆఫీస్‌లో ఆదివారం నిర్వహించారు. రాజేష్, దద్దాల ఆంజనేయులు ట్రైనర్స్‌గా ఎల్ ఈడి టీవీలో మారుతున్న కాలానికి అను గుణంగా టీవీ లేటెస్ట్ టెక్నాలజీ గురించి మెలుకువలు ఉదయం నుండి సాయం త్రం వరకు వివరించారు. మారుతున్న టెక్నాలజీని అందుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పదివేల మంది టీవీ మెకానిక్ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ప్రతి ఇంట్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో టీవీలు వాడుతున్నారు. కానీ టీవీ మెకానిక్ అనే వారిని ప్రభుత్వం చేతివృత్తిదారులుగా గుర్తించలేదు అని ప్రభుత్వపథకాలు గుర్తించి మాకు కూడా అందించాలని పల్నాడు జిల్లా అధ్యక్షులు దద్దాల ఆంజనేయులు కోరారు.

గుమ్మడి కళాపీఠం కళాకారుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ : "నిద్రలో వచ్చేది కల, నిదురించే జాతిని మేల్కొలిపేది కళ "అటువంటి కళాకారులు, ప్రజలను వివిధ సమస్యలపై చైతన్య పరచాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ అన్నారు. వెల్లటూరు రోడ్డు లోని గుమ్మడి వృద్ధాశ్రమంలో జరిగిన గుమ్మడి కళాపీఠం కళాకారుల ఆత్మీయ సమావేశం సభకు ఏ.మారుతీ వరప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా శివశక్తి మేనేజర్ జీవీ రమణ పాల్గొన్నారు. ఎన్నుకోబడిన గుమ్మడి కళాపీఠం సభ్యులు మరింతగా కళా ప్రదర్శనలు ఇస్తూ మరింతగా రాణించాలని కోరారు. కళాకారుడు చనిపోతే అదే రోజు మట్టి ఖర్చులకు రూ.3వేలు అందజేయాలని గుమ్మడి కళాపీఠం కమిటీ సభ్యులు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కళాకారులను ఒక తాటి మీదకు తీసుకు వస్తున్న గుమ్మడి ఎంతో అభినందనీయుడని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పారెళ్ల కృష్ణ, రావిపాటి వీరయ్య, పారెళ్ల సుబ్రహ్మణ్యం, కీబోర్డు నాగేశ్వరరావు, ముఖ్కని రామయ్య, పారెళ్ళ దత్తు, బొంకూరి అజయ్ కుమార్‌లను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. కంచర్ల నారాయణ, సుబ్బారావు, కోటిరెడ్డి, వెంకీ నాయక్, రిటైర్డ్ హెచ్ఎం ఈవీ. రమణారెడ్డి, అందరివాడు సద్దాం, ఎస్కే కాసిం వలి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని సంపత్ నగర్ 20వ డివిజన్ అధ్యక్షుడు కొలసాని బాలకృష్ణ, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. బోన బోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వైద్యం ఎంతో అవసరమని పేదలకు అందుబాటులో ఉండేవిధంగా కూటమి నాయకులు, వైద్యులు వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పేద, మధ్యతరగతి వాళ్లు ఉపయోగించుకోవాలన్నారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, 18వ వార్డు అధ్యక్షుడు శానం రమేష్, కూటమి నాయకులు తన్నీరు కృష్ణ, రహీం, కోటంశెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

శాంసంగ్ నుంచి బిస్పోక్ ఏఐ విండ్ ఫ్రీ ఏసీ శ్రేణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తన బిస్పోక్ ఏఐ విండ్ ఫ్రీ ఎయిర్ కండీషనర్‌ల 2025 శ్రేణిని విడుదల చేసింది. ఇది అత్యాధునిక ఏఐ సాంకేతికత, ప్రీమియం డిజైన్‌ల కలయిక. ఇంటెలిజెంట్ కూలింగ్, ఎనర్జీ ఎఫిషియెన్సీ, కనెక్టెడ్ లివింగ్‌పై దృష్టి సారించి, కొత్త శ్రేణి 19 మోడల్‌లు భారతీయ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న డిమాండ్‌లను తీరుస్తాయి. ఈ ఎయిర్ కండీషనర్‌లు భారతదేశం యొక్క తీవ్రమైన వేసవి కాల సవాళ్లను పరిష్కరించేటప్పుడు సౌకర్యం, సౌలభ్యం, ఆవిష్కరణలను అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడ్డాయి.

హెచ్‌సిజి క్యూరీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో పికిల్‌బాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, నగరంలోని హెచ్‌సిజి క్యూరీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఛాంపియన్‌లు, క్లినిషియన్‌లు, సంరక్షకుల కోసం ఆహ్లాదకమైన, సమ్మిళిత పికిల్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించింది. 'యునైటెడ్ బై యూనిక్' అనే అంతర్జాతీయ నేపథ్యంతో సమలేఖనం చేయబడిన ఈ కార్యక్రమం, క్రీడల ద్వారా ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ, క్యాన్సర్ ఛాంపియన్‌ల వ్యక్తిగత విజయాల బలం, స్థిరత్వం, ప్రత్యేకమైన ప్రయాణాలను వెల్లడి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దాదాపు 30 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ఐక్యంగా ఉన్న శక్తివంతమైన కమ్యూనిటీని ఒకచోట చేర్చిందని హెచ్‌సిజి క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెర్లి యువ కిశోర్ పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-తెనాలి : ఎన్.జి.ఓ.కళ్యాణ మండపంలో కాపు విద్యావంతుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు గోపాలం శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలలో మీరు వేసే ఓటు స్వార్థపర శక్తులకు అవకాశం కల్పించేదిగా కాకుండా భావితరాల భవిష్యత్తుకు బంగారు బాట వేసేదిగా ఉండాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్ పట్ల బాధ్యత, నిబద్ధతతో వ్యవహరించే కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలన చేయాలనే కృతనిశ్చయంతో వుందన్నారు. శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగనున్న ఎన్నిక లలో నా మీద నమ్మకం, విశ్వాసంతో ఈ ఎన్నికలలో నాకు పోటీ చేసే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పిం చిందన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా కూటమి ప్రభుత్వానికి శక్తిని సమకూ ర్చాలని కోరారు. మీ ఆశలు, ఆకాంక్షలు చట్టసభలో వినిపించే అవకాశం నాకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తోటకూర వెంకట రమణారావు, బి.ఎల్.కాంతారావు, చందు నాగేశ్వరరావు, హరిప్రసాద్, మాదల కోటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం

విశాలాంధ్ర-తెనాలి : ప్రముఖ దంత వైద్యనిపుణులు డా.హిమబిందు ఓగిరాల ఆధ్వర్యంలో తెనాలి, మారీస్‌పేట, అప్పలస్వామి గుడి దగ్గర బెస్ట్ డెంటల్ & ఇంప్లాంట్ సెంటర్ వారు ఆదివారం ఉచిత దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా 3వ పట్టణ సి.ఐ.రమేష్‌బాబు పాల్గొని మాట్లాడుతూ బెస్ట్ డెంటల్ & ఇంప్లాంట్ సెంటర్ వారు చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినందించారు. బెస్ట్ డెంటల్ & ఇంప్లాంట్ సెంటర్ అత్యాధునిక చికిత్సలు అందరూ ఉపయోగించుకో వాలని, ప్రతివారం నిర్వహించే ఈ శిబిరంను ప్రజలందరూ వినియోగించుకో వాలని కోరారు. డా.హిమబిందు ఓగిరాల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.